ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	ఏజంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ .
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 120193

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
మీరాలకు తెలియ విదునామాకు వ్రాయండి :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334. విజయవాడ-2

సంపుటి 3 : : సంచిక 106 || విజయవాడ, అక్టోబర్ 17, 1962 బుధవారం || 6 పేజీలు :: 7 నయాపైసలు

చైనాతో చెలిమికి పాకిస్తాన్ నాయకుల ప్రాకులాట

కమ్యూనిజంతో తాము "ధర్మయుద్ధం" చేస్తున్నామన్న వారి ధర్మపన్నాలకే విరుద్ధం

సమితిలో ఇండియా ప్రతినిధి విమర్శ

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపడం మత విద్వేషాలకే దారితీస్తుందని జనరల్ అసెంబ్లీలో జవాబు

న్యూయార్క్, అక్టోబర్ 16—

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపడంవల్ల ఇండియా, పాకిస్తాన్‌లలో మతవిద్వేషాగ్ని ప్రజ్వరిల్లి, ఉభయ దేశాలలోని మైనారిటీలకు తీరని నష్టం వాటిల్లగలదని, అందువల్ల ప్లెబిసైట్ ప్రతిపాదనకు ఇండియా అంగీకరించబోదని ఇండియా ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి ఇక్కడ స్పష్టం చేశారు

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి గత శుక్రవారంనాడు చేసిన ప్రసంగానికి శ్రీ చక్రవర్తి నిన్న జవాబు చెబుతూ తన దేశంలోని మైనారిటీలు ఎలాపోయినా పాకిస్తాన్‌కు పట్టదని, ఇండియా విషయం అలాకాదని స్పష్టం చేశారు.

సమితి ఆమోదించిన తీర్మానాలను పాకిస్తాన్ లాగదే అమలు జరిపివుంటే, కాశ్మీర్‌లో అప్పుడే ప్లెబిసైట్ జరిగివుండేదని శ్రీ చక్రవర్తి వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు :

"ఆ తీర్మానాల ప్రాతిపదికగా వ్యవహరించడం ఇండియాకు ఇక ఎంత మాత్రం సాధ్యం కాబోదు. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో కృషిచేసి, ఇండియాలో మతప్రసక్తి లేని ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని మేము నిర్మించుకోగలిగాము.

"ఎనిమిది కోట్ల ముస్లిములు, లక్షలాది క్రైస్తవులు, ఇతర మైనారిటీలుగల ఇండియా మరొకసారి పెద్ద ఎత్తున మైనారిటీల వరటాకు, హత్యలకు ఇక ఎంత మాత్రం అంగీకరించబోదు. వీటివల్ల మా సుస్థిరత్వానికి, ఉనికికి తీవ్రాఘాతం కలుగుతుంది."

తూర్పు పాకిస్తాన్ నుంచి ముస్లిమేతరులను గెంటి వేస్తున్నారని తాను చేసిన ఆరోపణకు పాకిస్తాన్ ప్రతినిధి సమాధాన మివ్వలేదని శ్రీ చక్రవర్తి పేర్కొన్నారు.

తూర్పు రంగంలోని తన సేనను ఇండియా పునర్వ్యవస్థీకరణ జేసినందుకు పాకిస్తాన్ ప్రతినిధి దానికి పెద్ద ప్రాధాన్యమిచ్చి, ఏవేవో ఊహలు చేశారని ఇండియా ప్రతినిధి అన్నారు.

కేవలం తూర్పు పాకిస్తాన్‌ను వుద్దేశించే ఈ పునర్వ్యవస్థీకరణ జరిగిందని పాకిస్తాన్ ఆరోపించింది.

రెండునాల్కల ధోరణి

కమ్యూనిజానికి వ్యతిరేకంగా "ధర్మయుద్ధం" ప్రారంభించినట్టు చెప్పుకుంటూ, ఇదునిమిత్తం పుష్కలంగా సైనిక సహాయం కూడా తీసుకొంటున్న పాకిస్తాన్ ఇప్పుడు చైనాతో చెలిమికోసం ఉవ్విళ్లూరుతున్నదని, ఇటీవల "సియాటో" లో తనకు గల సభ్యత్వం పట్ల కూడా అలక్ష్యం ప్రదర్శిస్తున్నదని శ్రీ చక్రవర్తి పేర్కొన్నారు

ఆ తరువాత పాకిస్తాన్ ప్రతినిధి ఇండియా ప్రతినిధికి సమాధానం చెబుతూ పాత ఆరోపణలనే పునరుచ్చరణ చేశారు. ఇండియాకు విపులంగా మరొకసారి సమాధానం చెబుతానని ఆయన అన్నారు.

త్రిపుర నుంచి ముస్లిములను పంపించి వేస్తున్నారని చెప్పడానికి పాకిస్తాన్ ప్రతినిధి కమ్యూనిస్టు వారపత్రిక "న్యూఏజ్"లో నుంచి సందర్భ శుద్ధి లేకుండా కొన్ని భాగాలను ఉల్లేఖించారని శ్రీ చక్రవర్తి తన ప్రసంగంలో విమర్శించారు.

ఈ నెల మూడవ తేదీన తాను చేసిన ప్రసంగంలోని నిర్దిష్టమైన అంశాలకు సూటిగా సమాధానం చెప్పకుండా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి తప్పించుకొన్నారని, వాస్తవ విషయాలను ఆయన కలగపులగం చేయాలని యత్నించారని శ్రీ చక్రవర్తి నిశితంగా విమర్శించారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి ముస్లిమేతరులను గెంటి వేస్తున్నారని తాను చేసిన ఆరోపణకు పాకిస్తాన్ ప్రతినిధి సమాధాన మివ్వలేదని శ్రీ చక్రవర్తి పేర్కొన్నారు.

తూర్పు రంగంలోని తన సేనను ఇండియా పునర్వ్యవస్థీకరణ జేసినందుకు పాకిస్తాన్ ప్రతినిధి దానికి పెద్ద ప్రాధాన్యమిచ్చి, ఏవేవో ఊహలు చేశారని ఇండియా ప్రతినిధి అన్నారు.

కేవలం తూర్పు పాకిస్తాన్‌ను వుద్దేశించే ఈ పునర్వ్యవస్థీకరణ జరిగిందని పాకిస్తాన్ ఆరోపించింది.

రెండునాల్కల ధోరణి

కమ్యూనిజానికి వ్యతిరేకంగా "ధర్మయుద్ధం" ప్రారంభించినట్టు చెప్పుకుంటూ, ఇదునిమిత్తం పుష్కలంగా సైనిక సహాయం కూడా తీసుకొంటున్న పాకిస్తాన్ ఇప్పుడు చైనాతో చెలిమికోసం ఉవ్విళ్లూరుతున్నదని, ఇటీవల "సియాటో" లో తనకు గల సభ్యత్వం పట్ల కూడా అలక్ష్యం ప్రదర్శిస్తున్నదని శ్రీ చక్రవర్తి పేర్కొన్నారు

ఆ తరువాత పాకిస్తాన్ ప్రతినిధి ఇండియా ప్రతినిధికి సమాధానం చెబుతూ పాత ఆరోపణలనే పునరుచ్చరణ చేశారు. ఇండియాకు విపులంగా మరొకసారి సమాధానం చెబుతానని ఆయన అన్నారు.

త్రిపుర నుంచి ముస్లిములను పంపించి వేస్తున్నారని చెప్పడానికి పాకిస్తాన్ ప్రతినిధి కమ్యూనిస్టు వారపత్రిక "న్యూఏజ్"లో నుంచి సందర్భ శుద్ధి లేకుండా కొన్ని భాగాలను ఉల్లేఖించారని శ్రీ చక్రవర్తి తన ప్రసంగంలో విమర్శించారు.

గాలిలో ఎత్తునుంచి అణ్వస్త్ర పరీక్ష

అమెరికా కొత్త ప్రయోగం వైఫల్యం

హోనోలూలూ, అక్టోబర్ 16—పసిఫిక్‌లోని జాన్‌స్టన్ దీవిలో ఆకాశంలో ఎత్తునుంచి అణ్వస్త్ర పరీక్ష జరపడానికి నిన్న రాత్రి అమెరికా చేసిన ప్రయత్నం విఫలమైంది.

జాన్‌స్టన్ దీవినుంచి ప్రయోగించిన థార్ బూస్టర్ రాకెట్టును బయలుదేరిన ఆరు నిమిషాలకే విధ్వంసం చేశారు.

రుమేనియా అధ్యక్షుని బృందం ఆగ్రా రాక

ఆగ్రా, అక్టోబర్ 16—రుమేనియా అధ్యక్షుడు శ్రీ జి. జి. డెజ్. ఆయన బృందం బెంగుళూరు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి నేడిక్కడకు వచ్చారు. ఈ బృందం నగరంలో రెండు రోజులు వుంటుంది. ఈ రోజు సాయంత్రం వారు తాజ్‌మహల్‌ను, ఆగ్రా కోటను సందర్శిస్తారు.

సరిహద్దు వివాదంపై మంత్రుల స్థాయిలో చర్చ

—ఢిల్లీ సూచనకు కరాచీ సుముఖత్వం

రావల్పిండి, అక్టోబర్ 16—

ఇండియా, తూర్పు పాకిస్తాన్‌ల మధ్య వున్న సరిహద్దు వివాద పరిష్కారానికి మంత్రుల స్థాయిలో సమావేశం జరగాలన్న ఇండియా సూచనకు తాము సుముఖంగా వున్నట్టు పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ కె. దెహ్లవీ నిన్న ఇక్కడ వెల్లడించారు.

అలాంటి సమావేశం ప్రయోజనకరంగా వుండాలంటే, ఉభయత్రా సరైన వాతావరణం ఏర్పడాలని ఆయన అంటూ ఒక ప్రక్క ఇండియా సైనిక దళాలు తమ "దురాక్రమణ"ను భారీ చేయనిదే అలాంటి వాతావరణం ఏర్పడగలదా ? అని కూడా ఆయన సందేహం వెలిబుచ్చారు.

ఇండియా ప్రతిపాదనపట్ల ఇది కేవలం తమ అభిప్రాయమేనని ఆయన చెప్పారు.

మంత్రుల స్థాయిలో అలాంటి సమావేశాలకు పాకిస్తాన్ ఎప్పుడు సుముఖమేనని ఆయన అన్నారు.

ఈ ప్రతిపాదనను ఇండియా హైకమిషనర్ శ్రీ రాజేశ్వర దయాళ్ పాకిస్తాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి శ్రీ వహీద్ - ఉజ్ జమాన్‌ను కలుసుకొన్నప్పుడు చేశారని ఆయన చెబుతూ, శ్రీ దయాళ్ ప్రెసిడెంట్ అయూబ్‌ను కలుసుకున్నప్పుడు ఈ సూచనను చేశారని కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను ఖండించారు.

ఇండియాతో మిత్రత్వ సహకారాలను నెరపాలన్న వాంఛ పాకిస్తాన్‌కు ప్రగాఢంగా కలదని, అయితే ఇండియా మాత్రం ఎన్నడు మైత్రి హస్తాలను చాపడం లేదని ఆయన అన్నారు.

ఆచార్య వినోబా భావే తూర్పు పాకిస్తాన్ గుండా పశ్చిమ బెంగాల్‌కు వెళ్ళడానికి అంగీకరించడం ద్వారా ఇటీవల కూడా తాను సుహృద్భావాన్ని ప్రదర్శించామని, కాని ఇందుకు బదులుగా ఇండియా ప్రభుత్వం మాత్రం వందలాది ముస్లిములను తన దేశం నుంచి పంపివేస్తున్నదని ఆయన ఆరోపించారు.

జర్మనీ స్థావరం పట్టుకు తన సైన్యాలను పంపడం ద్వారా నెహ్రూ - లియాకత్ ఒప్పందాన్ని ఇండియా భగ్నం చేసిందని ఆయన ఆరోపించారు.

"మా యింటికి ముందు అటు తిరిగి, తరవాత ఇటు తిరిగి, చివరికి ఇటు తిరిగి రావాలి"



రాష్ట్రపతినుంచి విశిష్ట సేవాపతకాన్ని స్వీకరిస్తున్న ఎయిర్‌వైస్ మార్షల్ హర్జిందర్ సింగ్

రాష్ట్రంలో బి. సి. రాయ్ స్మారకచిహ్న నిర్మాణం

50 లక్షల నిధి సేకరణకు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడిన కమిటీ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 16—

డాక్టర్ బి. సి. రాయ్ స్మారకచిహ్న నిర్మాణసంఘం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన రాష్ట్ర స్థాయిలో ఇక్కడ ఏర్పడింది. 50 లక్షల రూపాయల నిధిని సేకరించడానికి ఈ సంఘం నిశ్చయించింది.

ఈ సంఘంలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, మాజీ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ప్రభృతులు మొత్తం పదహారుమంది సభ్యులు కలరు. ఈ సంఘానికి కార్యదర్శిగా చీఫ్ సెక్రటరీ వ్యవహరిస్తారు. అకౌంటెంట్ జనరల్ శ్రీధర్ కోశాధికారిగా వుంటారు.

వికలాంగుల పునరావాస కేంద్రాన్నుగాని శిశువైద్య శాలనుగాని, లేదా పేదవారికి చౌకగా చికిత్సచేసే ఆసుపత్రిగాని నిర్మించాలని ఈ సంఘం వుద్దేశ్యం.

కేంద్రంలో ఇలాంటి సంఘం ప్రధాన నెహ్రూ అధ్యక్షతన లోగడనే ఏర్పడింది. రాష్ట్రాలలో కూడా ఇలాంటి సంఘాలు ఏర్పడాలని ఆయనచేసిన సూచనపైనే ఇప్పుడీ ఈ సంఘ నిర్మాణం జరిగింది.

మద్రాసులో రోడ్డు రవాణాసంస్థ కార్మికుల సమ్మె

మద్రాసు, అక్టోబర్ 16—మద్రాసులో రోడ్డు రవాణాసంస్థ బస్సులకు చెందిన డ్రైవర్లు, కండక్టర్ల సమ్మె కారణంగా నిన్న రోడ్లపై రోడ్డురవాణా బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి.

ఒక కండక్టర్‌ను డిస్పార్టుమెంటు ద్వారా విచారణ జరిపిన అనంతరం, ఉద్యోగం నుంచి తీసివేసినందుకు నిరసనగా వీరు సమ్మె ప్రారంభించారు.

రోడ్డు రవాణాసంస్థ కార్మికులు మొన్న రాత్రి ఇక్కడ సమావేశమై ఉద్యోగం నుంచి తీసివేసిన కండక్టరును తిరిగి చేర్చుకొనగలమని హామీ ఇచ్చేవరకు సమ్మెకొనసాగించాలని నిశ్చయించారు.

రోడు రవాణా సంస్థ డైరెక్టర్ శ్రీ టి.

[మిగతా 6 వ కాలంలో]

ఆయుర్వేదం లో వినియోగించే మొక్కలు

సర్వే జరపడానికి భారత ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 — ఆయుర్వేద వైద్యానికై దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉపయోగించే మొక్కలను గురించి భారత ప్రభుత్వం సర్వే జరిపించడానికి సంకల్పించినట్టు తెలియ వచ్చింది.

ఈ మొక్కలపై కాస్త్రీయ పరిశోధనలు జరుపుతారు.

సర్వే కార్యక్రమంలో మొదటి తర్యగా, హిమాలయ ప్రాంతంలో గల కుమాన్, షిరాలీలలో రెండు సర్వే యూనిట్లు నెలకొల్పుతారు.

ఇతర రాష్ట్రాలలో కూడ రాష్ట్ర వనకాల కింద, మరికొన్ని యూనిట్లను వివిధ ప్రాంతాలలో నెలకొల్పుతారు.

ఆయుర్వేద వైద్య పరిశోధనా సంస్థ కేంద్ర మండలి చేసిన సిఫారసు ననుసరించి ప్రభుత్వం పై నిర్ణయం చేసింది.

సెలెక్టు కమిటీ సూచించిన రూపంలో వ్యవసాయ సంబంధాల చట్టం రెండవ సవరణ బిల్లును కేరళ అసెంబ్లీ అక్టోబర్ 16 వ తేదీన ఆమోదించింది.

వ్యవసాయ వస్తువుల ఎగుమతి

అంతర్జాతీయ మార్కెట్టుపై శ్రీ సేన్ వివరణ

రోమ్, అక్టోబర్ 16—ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ డైరక్టర్ జనరల్ శ్రీ బి ఆర్. సేన్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, వ్యవసాయ వస్తువులను ఎగుమతి చేసే దేశాలకు అనువైనట్టి వాతావరణం అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలలో సూచనప్రాయంగా కనుబడుతున్నదని చెప్పారు.

ఈ సంస్థ మండలి సమావేశానికి శ్రీ సేన్ ప్రారంభోత్సవం చేస్తూ, వ్యవసాయవస్తువులను ఎగుమతి చేసేదేశాల ఆర్థిక స్వాతంత్ర్యం, చాలవరకు అంతర్జాతీయ వ్యవసాయ మార్కెట్లపై ఆధారపడి వున్నదని అన్నారు.

ఈ అనువైన వాతావరణం కలదనడానికి ఆయన రెండుసూచనలు ఉదహరించారు. 1. కాఫీ విషయమై ఇటీవల జరిగిన అంతర్జాతీయ ఒడంబడిక, 2 కోకోపై కూడ ఒడంబడిక కుదుర్చుకొనడానికి సంప్రతింపులు కొనసాగుతుండడమేనని తెలిపారు.

బాంగ్‌కాక్‌లో "సియాటో" సైనిక సలహాదార్ల సమావేశం

బాంగ్‌కాక్, అక్టోబర్ 16— ఆగ్నేయ ఆసియా రక్షణకూటం సైనిక సలహాదారుల 17 వ సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైంది.

ఈ సమావేశం రహస్యంగా జరుగుతున్నది. సైనిక సమస్యలను గురించి చర్చించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు భావిస్తున్నారు. దీనికి థాయ్ మంత్రులు ఎవ్వరూ హాజరు కావడంలేదు. గురువారం వరకు ఈ చర్చలు కొనసాగుతాయి.

ఆయుర్వేద విద్యార్థుల నిరాహారదీక్ష

కొనసాగించాలని నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16—ఇక్కడి నిరాహారదీక్ష సాగిస్తున్న ఆయుర్వేద కళాశాల విద్యార్థులు దీన్ని కొనసాగించడానికే నిశ్చయించుకున్నారు.

తమ కళాశాలను ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధించాలని, లేదా తమ కోర్సు పూర్తికాగానే తమకు జి.సి.ఐ.ఎమ్. డిగ్రీ యివ్వాలని వీరు కోరుతున్నారు.

భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు వర్తించే ఒకే విధమైన పద్ధతిని రూపొందించి నప్పుడుగాని, విశ్వవిద్యాలయం ఆ బోధనా విభాగాన్ని ప్రారంభించి నప్పుడుగాని శుద్ధ ఆయుర్వేదం, శుద్ధ యూనానీ పాఠ్య విషయాలను మార్చవేసే విషయం గురించి తాము ఆలోచించగలమని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక ప్రకటనచేస్తూ స్పష్టంచేసింది.

ఈ ప్రకటనను నిరాహారదీక్ష వహిస్తున్న విద్యార్థులు విమర్శించి, దీక్షను కొనసాగించడానికి నిర్ణయించుకున్నారు.

ఈ నెల ఒకటవ తేదీనుంచి నిరాహారదీక్షలోవున్న మోహనరాజు చాలా నీరసంగా వున్నారు. అరవ తేదీనుంచి దీక్ష వహించిన మిగిలిన నలుగురు కూడా బలహీనంగా వున్నారు.

జనరల్ అసెంబ్లీ సభ : నేటి మధ్యాహ్నం వరకు వాయిదా

న్యూయార్క్, అక్టోబర్ 16—జనరల్ అసెంబ్లీ సమావేశం నేటి తెల్లవారుఝామున 3-35 నిమిషాలకు వాయిదా పడింది. తిరిగి రేపు మధ్యాహ్నం సమావేశం కాగలదు.

[4 వ కాలం తరువాయి]

ఎన్. శేషన్ నిన్న ఇక్కడ పి. టి ఐ. విలేకరితో మాట్లాడుతూ, రోడ్డు రవాణాశాఖ మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ సమ్మెజరుపుతున్న కార్మికులను కలుసుకొని వారి కష్టాలు పరిశీలించడానికి ఒక యంత్రాంగాన్ని వేయగలమని, ఈలోగా పనిలో ప్రవేశ వారిని కోరారని. దానికి వారు తిరస్కరించగా, బస్సులను బయటకు తీయరాదని మంత్రి ఉత్తర్వు విధించారని చెప్పారు.

బస్సులో ప్రయాణం చేస్తున్న ఒక విద్యార్థిపై చేయి చేసికున్నాడన్న ఆరోపణపై విచారణ జరిపి, ఆ కండక్టరును తీసివేయడం జరిగిందని, ఈ సంఘటన మూడు వారాల క్రిందట జరిందని ఆయన చెప్పారు.

ఇటీవల పట్టణ పోలీసులు ఒక డ్రైవరు పట్ల అమర్యాదగా ప్రవర్తించారన్న ఆరోపణపై దానికి సరసన తెలియజేస్తూ పట్టణంలోని టాక్సీలు, ఆటోరిక్షాల డ్రైవర్లుకూడా నిన్న ఒకరోజు సమ్మె జరిపారు.

ఆహారధాన్యాల ధరల పెరుగుదల నిరోధం

ప్లానింగ్ కమిషన్ కొన్ని ప్రతిపాదనలు రూపొందించినట్టు మంత్రి శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

ప్రణాళికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ధరల పరిశీలన ఉపసంఘం సమావేశంలో మాట్లాడుతూ ధరలలో పెరుగుదల నిరోధానికి ప్లానింగ్ కమిషన్ కొన్ని ప్రతిపాదనలను రూపొందించిందని, వాటిని వచ్చేవారంలో మంత్రివర్గం ముందు పెడతారని తెలియజేశారు

ప్లానింగ్ కమిషన్ ప్రతిపాదనలు ఆహారధాన్యాలు, వస్త్రాలు, ఔషధాలకు సంబంధించినవని, ఇతర వస్తువులు - సబ్బులు, నూనెలు వగైరాల విషయంలో కూడా ధరలలో పెరుగుదల నిరోధానికి ప్లానింగ్ కమిషన్ కొన్ని ప్రతిపాదనలను రూపొందిస్తున్నదని, అవి కూడా దాదాపు పూర్తి అయినవని మంత్రి శ్రీ నందా వెల్లడించారు.

ఏడుగురు సభ్యులతో ఏర్పాటైన ఈ ఉపసంఘం సమావేశంలో ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ కూడా ప్రసంగించారు.

ఈ ఉపసంఘం తిరిగి అక్టోబరు 30 వ తేదీన సమావేశమై పార్టీ కార్యవర్గానికి సమర్పించదగు నివేదికకు తుదిరూప మివ్వగలదని తెలుస్తున్నది.

అధిక ధరల సమస్యపై ప్లానింగ్ కమిషన్ అభిప్రాయాలను శ్రీ నందా కమిటీ వారికి వివరించారు.

ఆహార ధాన్యాలకు సంబంధించినంత వరకు ధరలలో ఏ మాత్రం పెరుగుదల వుండరాదని కమిషన్ భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఇతర వస్తువుల విషయంలో ధరల స్థిరీకరణ సాధించాలని, సాధ్యమైతే కొంతవరకు వాటిని తగ్గించాలని కమిషన్ అభిప్రాయపడుతున్నట్టు శ్రీ నందా తెలియజేశారు.

ధరల స్థిరీకరణ సమస్యపై కమిషన్ వైఖరిని తెలియజేస్తూ, కంట్రోల్స్ విధించడానికి, ధరలను అదుపులో పెట్టడానికి తేడా వున్నదని, వినియోగదారులకు కాని, ఉత్పత్తిదారులకుకాని ఎట్టినష్టం కలుగకుండా మధ్యదళారీలు పొందే లాభాలను అరికట్టడానికి మాత్రమే ప్రయత్నాలు జరగగలవని. తాత్కాలికంగా కొరత ఏర్పడినప్పుడు ధరలు పెంచి వేయడం ద్వారా ఆర్జించే అధికలాభాలను నివారించడానికి తగు చర్యలను తీసికొనగలమని మంత్రి శ్రీ నందా స్పష్టం చేశారు.

రేషనింగ్ పద్ధతి ప్రవేశ పెట్టాలని ప్లానింగ్ కమిషన్ భావించడం లేదని అయితే, ధాన్య సేకరణ పథకాన్ని ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదని శ్రీ నందా అన్నారు.

ఈ పథకం ప్రకారం రైతు తన వంటకు గిట్టుబాటైన ధరను పొందడానికి అవకాశం వుంటుందని, దాని ద్వారా మధ్య దళారీలు అక్రమంగా నిల్వలు చేయడాన్ని కూడా నిరోధించ వచ్చునని, రైతు నుంచి ధాన్యాన్ని నిర్బంధంగా సేకరించే ప్రశ్న వుండబోదని శ్రీ నందా విశదం చేశారు.

శ్రీ పాటిల్ వివరణ

ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మాట్లాడుతూ, దేశంలో ఆహార ధాన్యాలు ముఖ్యంగా గోధుమ, బియ్యం, నిల్వలు తగినన్ని కలవని, దేశంలో జరిగిన ఉత్పత్తినుంచి కాని దిగుమతులనుంచి కాని ఇరవై లక్షల టన్నుల బియ్యం నిల్వలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలియజేశారు.

పంజాబ్‌లో వరదలవల్ల పరిపైరుకు పెద్ద నష్టం కలుగలేదని, అక్కడ జరిగిన నష్టం నూటికి అయిదు వంతుల వరకు మాత్రమే వుంటుందని ఆయన అన్నారు

కిందటి రెండేళ్ళలో ఆహారధాన్యాల దిగుమతులు తగ్గిపోయినవని, విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించడానికి తోడ్పడే ప్రతి పైరును పండించడానికి ప్రభుత్వం తగు రాయితీతో కృషి చేస్తున్నదని శ్రీ పాటిల్ చెప్పారు.

ఆ పైరుల ద్వారా సంపాదించే విదేశీ మారక ద్రవ్యంలో సగాన్ని ఆహార ధాన్యాల దిగుమతులకు వేయాలి అయినా చాలగలదని శ్రీ పాటిల్ తెలిపారు.

మధ్య ఆసియాలో శివుని పోలిన శిల్పం దొరికిన వైనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—క్రీస్తు దివ శతాబ్దం ప్రారంభంలో ఆదిమ దండయాత్రలలో ధ్వంసమైపోయిన మధ్య ఆసియాలోని ప్రాచీన సోగ్డియానా సాంస్కృతిక కేంద్రం పెంజికెంట్ వద్ద త్రవ్వకాలు జరుపగా, చాలా ఆసక్తి దాయకమైన కొన్ని వస్తువులు బయల్పడినవి.

తాండవ నృత్యం చేస్తున్న ఒక వ్యక్తి బొమ్మ ఒకచోట చెక్కబడి వున్నది. ఆ వ్యక్తి పులి చర్మాన్ని ధరించి వున్నాడు. ఈ శిల్పంపై రంగులు చిత్రించబడి వున్నవి తజిక్ పురావస్తు పరిశోధనాదళం అధిపతి అలెగ్జాండర్ జెలినిత్స్కి "టాస్" విలేకరితో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

పన్నెండు దశాబ్దాలనాటి ఈ శిల్పం చాలా ప్రాముఖ్యం గలది. ప్రాచీన మధ్య ఆసియా ప్రజల ఉన్నత సాంస్కృతిక స్థాయికి ఇదొక నిదర్శనం.

శిల్పంలోని వ్యక్తి భంగిమ, అతని శరీరానికి చేయబడిన నీలింగం శివుని స్మరింపజేస్తున్నాయి. ప్రాచీన సోగ్డియానాకు, భారత దేశానికి మధ్య సంబంధాలు వుండేవని చెప్పడానికి ఇదొక నిదర్శనం.

బెర్లిన్ సంక్షోభం

రష్యా భావి విధానంపై క్రుశ్చెవ్ ఇంకా ఎలాంటి నిర్ణయానికి రాలేదట

వాషింగ్టన్, అక్టోబర్ 16— బెర్లిన్ సంక్షోభం విషయంలో భవిష్యత్తులో తాను ఏమిచేయవలసినదీ క్రుశ్చెవ్ ఇంకా నిర్ణయించుకొనలేదని పశ్చిమ బెర్లిన్ విదేశాంగ మంత్రి డాక్టర్ స్రోడర్ అమెరికా ప్రభుత్వానికి తెలియ జేశారు.

నిన్న సాయంత్రం ఇక్కడ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ రస్క్‌తో డాక్టర్ స్రోడర్ రెండున్నర గంటలసేపు సంభాషించినప్పుడు ఈ విషయం చెప్పారు.

బెర్లిన్ సమస్యను గురించి ఈ ఇద్దరు విదేశాంగ మంత్రులు సమగ్రంగా చర్చించారని ఆ తరువాత పశ్చిమ జర్మనీ ప్రతినిధి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

1962 అక్టోబర్ 17 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ పంచమి
పంచమి : రా॥ 3-3
రోహిణి : ప॥ 2-19
వర్జ్యం : ఉ॥ 6-45 నుంచి 8-15 వరకు

1962 అక్టోబర్ 18 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ షష్ఠి
షష్ఠి : రా॥ 2-6
మృగశిర : మ॥ 1-35
వర్జ్యం: ఉ॥ 10-1 నుంచి 11-37వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

రాజాజీ సూచన

చైనా పట్ల మరింత కరుకుగా వ్యవహరించాలని స్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఆచార్య రంగా మొన్న కలకత్తాలో సూచించగా, లండన్‌లో ప్రసంగిస్తూ ఆ పార్టీ సంస్థాపకులు రాజాజీ ఇండియా, చైనాల సరిహద్దు వివాదాన్ని స్వీడన్, స్విట్జర్లెండ్‌లను పోలిన తటస్థ దేశాలకు చెందిన ప్రముఖుల మధ్యవర్తిత్వ ద్వారా పరిష్కరించుకొనడం సముచితం కాగలదని సూచించారు ఒకే సమస్యపై ఒకే పార్టీకి చెందిన అగ్రనాయకు లిద్దరు చేసిన ఈ ప్రకటనలలో ఎంతో పరస్పర వైరుధ్యం కానరావడం లేదా?

ఇండియా, చైనాల సరిహద్దు విషయమై పత్రికా విలేకరులు వేసిన ప్రశ్నలకు ప్రత్యుత్తరం చెప్పడానికి మొన్న స్పష్టీకరించిన రాజాజీ నిన్నటికి తమ మనస్సును ఎందుకు మార్చుకొన్నారో తెలియదు ఏమైనా ఈ వివాదానికి సంబంధించినంతవరకు ఆచార్య రంగా గారి ప్రకటనే భారత ప్రజాభిప్రాయ వాస్తవ స్వరూపాన్ని ప్రతిబింబిస్తున్న దనడంలో సందేహం లేదు చైనా దుశ్చర్యలను మరి సహించబోదనే, చైనా దురాక్రమణలకు మరి స్పష్టి చెప్పాలనే, ముఖ్యంగా మెక్‌మాహన్ శ్రేణిని అధిగమించి, మన సరిహద్దులలోకి ఇటీవల త్రోసుకు వచ్చిన చైనీస్ సైనికులను గెంటివేయాలనే భారత ప్రజలు ముక్తకంఠంతో ఉద్ఘాటిస్తున్నారు. కొన్ని వారాలుగా దేశంలో లేనందున ఈ సంగతి రాజాజీకి తెలియకపోవచ్చు.

ప్రజాభిప్రాయం సంగతిని విడిచిపెట్టినా, సిద్ధాంతరీత్యా కూడా రాజాజీ సూచన సమర్థనీయం కాబోదు. సరిహద్దుల విషయం ఒక దేశం సర్వసత్తాక ప్రతిపత్తికి సంబంధించినట్టిది. దాన్ని మధ్యవర్తి పరిష్కారానికి విడిచిపెట్టమనడం సముచితం కాదు.

ఇది అన్ని పరిస్థితులకు సమానంగా వర్తించే సిద్ధాంతం కాకపోవచ్చు అసలే నిర్ధారణ కాని సరిహద్దుల విషయమై తగవు వచ్చినప్పుడు మధ్యవర్తి సహాయాన్ని కోరడం వాంఛనీయమే కావచ్చు. కాని, సినో - ఇండియన్ సరిహద్దు ఇట్టిది కాదు గదా? చరిత్ర, సంప్రదాయం, సంధిపత్రాలు మొదలైన అన్నీ ఈ సరిహద్దును ఎన్నడో నిర్ణయించినవి. ముఖ్యంగా మెక్‌మాహన్ శ్రేణిని తాను గుర్తిస్తున్నట్టు ఇప్పటి పెకింగ్ ప్రభుత్వమే ఇదివరలో చెప్పింది. పైగా, బర్మాతో సరిహద్దుల విషయమై ఇటీవల చేసుకొన్న సంధిలో ఈ శ్రేణి గుర్తింపు (కొలంబోలో భారత ప్రధాని చెప్పినట్టు) గర్భితమై వున్నది

దురాశతో, దురహంకారంతో సరిహద్దుల విషయమై చైనా అక్రమంగా వివాదానికి దిగిన సందర్భంలో, బలప్రయోగం ద్వారా తన పట్టుదల నెగ్గించుకొనడానికి అది ప్రయత్నిస్తున్న సందర్భంలో మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కార ప్రతిపాదన తగునా? తగదనే భారతప్రజ ఘోషిస్తున్నది ఇతే కాదు. చైనా పట్ల మరింత కరకుగా వ్యవహరించాలని కోరుతున్నది

ఈ విషయంలో రాజాజీ పొరపడినా, ప్రజాభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తీకరించినందుకు ఆచార్య రంగాకు మా ధన్యవాదాలు.

హైదరాబాద్ వరద బాధితులకు ప్రధాని విరాళం

హైదరాబాద్, అక్టోబర్ 16—జంటనగరాలలో వరద బాధితుల సహాయార్థం మేయర్ సహాయ నిధికి ప్రధాని నెహ్రూ ప్రధాని సహాయ నిధి నుంచి 20 వేల రూపాయలు అదనంగా మంజూరు చేశారు.

ఇంతకు ముందు శ్రీ నెహ్రూ 25 వేల విరాళ మిచ్చారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ మేయర్‌కు ఒక లేఖవ్రాస్తూ పల్లపు ప్రాంతాలలో శాశ్వత మురుగు నివారణ చర్యల అవశ్యాన్ని పక్కాజేంచారు.

మురుగు ప్రాంతాలను భవన నిర్మాణానికి పిల్లల ఆట స్థలానికి అనువుగా వుండు నట్లు బాగుచేయవలసిన విషయాన్ని ఆయన సూచించారు.

ఇందుకోసం కొన్ని ఆంతస్తుల భవనాలను నిర్మించాలని ఆయన చెప్పారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో చైనీయుల దురాక్రమణలను అంతమొందించడానికి భారత ప్రభుత్వం తీసుకొన్న సైనిక తర్యను తమపార్టీ పూర్తిగా బలపరుస్తున్నదని మహారాష్ట్రలోని "పెజంట్స్ వర్కర్స్" పార్టీ నాయకుడు కొల్లాపూర్‌లో ఒక ప్రకటన చేశారు.

"ఆదోని రకం" ప్రత్తి

ఆదోని, అక్టోబర్ 16—ఆదోనిలోని ప్రభుత్వ ప్రత్తి పరిశోధనాలయంవారు "ఆదోని రకం" అనే పేరుతో ఒక మేలు రకం ప్రత్తిని పండించి రైతులకు అందజేశారు.

ఈ "ఆదోని రకం" అనే కొత్త రకం ప్రత్తిని సెంట్రల్ కాటన్ కమిటీవారు రాయలసీమ ప్రాంతానికి అనువైన ప్రత్తిగా నిర్ణయించారు.

ఈ ప్రత్తి పోచపొడవు. దూదిదారం. మృదువు 784 పౌనలుగల కండికి 1000 రూపాయల ధర గిట్టుబాటు కాగలదట.

హెచ్ 420 రకం కంటె ఇది మేలైన రకమని నిర్ణయించబడింది.

కొచ్చిన్‌లో రెండవ నౌకాశ్రయం

నిర్మాణానికి జపాన్ కంపెనీ సంసిద్ధత

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—కొచ్చిన్‌లో రెండవ నౌకాశ్రయాన్ని నిర్మించడానికి, జపాన్ నౌకా నిర్మాణ సంస్థ "మిట్సుబిషి" వారు ఇండియా ప్రభుత్వంతో సహకరించడానికి అంగీకరించినట్టు ఇక్కడ తెలియవచ్చింది.

జపాన్‌లో పది రోజులు పర్యటించి వచ్చిన కేంద్రనౌకా వాణిజ్య శాఖలో మంత్రి శ్రీ రాజబహదూర్ నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, కొచ్చిన్‌లో రెండవ నౌకాశ్రయం నిర్మాణానికి ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందజేసే నిమిత్తం, ఇక్కడి పరిస్థితిని పరిశీలించి, ఒక పథకాన్ని రూపొందించడానికి, జపాన్ కంపెనీ నిపుణుల బృందాన్ని వచ్చే నవంబరులో మన దేశానికి పంపనున్నదని తెలియజేశారు.

కొచ్చిన్ నౌకాశ్రయ నిర్మాణానికి మరొక జపాన్ కంపెనీకూడ తోడ్పడడానికి అంగీకరించినట్టు ఆయన తెలిపారు.

దీచ్చి కంపెనీతో ఈ విషయమై ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవని కాని జపాన్ కంపెనీ సహకారం పొందడంలో మనకున్న ఆసక్తికి కారణం, నిర్మాణ వ్యయం తక్కువగా వుండడమేనని శ్రీ రాజబహదూర్ అన్నారు.

ఈ నెల 16 వ తేదీన మంగుళూరుకు సమీపంలో నేత్రావతి నదిలో ఒక పడవ తిరుగబడిపోయి. ఒక స్త్రీ నీట మునిగిపోయి నట్టు మంగుళూరు వార్త.

చేనేత వస్త్రాల ఎగుమతులలో తగ్గుదల

అరికట్టాలని శ్రీ మనూభాయ్ షా విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబర్ 16—చేనేత వస్త్రాల ఎగుమతి నానాటికి తగ్గిపోకుండా నిరోధించాలని కేంద్ర అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన చేనేత వస్త్రాల ఎగుమతుల అభివృద్ధి సలహా సంఘానికి ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ, మన దేశంనుంచి ఎల్లప్పుడూ చేనేత వస్త్రాలు కొనుగోలుచేసే దేశాలకు. చేసే ఎగుమతులలో గుర్తింపు దగినంత తగ్గుదల ఏర్పడినదని చెప్పారు.

ఆ దేశాలలో వస్త్రాల పరిశ్రమలు స్థాపించడం ఈ తగ్గుదలకు కారణమైనప్పటికి, మన ఎగుమతిదారులే మన మార్కెట్ పెంపొందించుకొనడానికి తగు శ్రద్ధ వహించడం లేదని తాను భావిస్తూన్నానని శ్రీ మనూభాయ్‌షా అన్నారు.

ఒక దేశంలో ఒక ప్రత్యేక రకానికి గిరాకి వున్నదని మామూలు, ఉత్పత్తి తగ్గుతూ. ఆ రకాన్నే ఉత్పత్తి చేయడం ధ్యేయం కాదని ఆయన చెప్పారు

నాణ్యమైన వస్తువుల ఎగుమతికై ఉత్పత్తి ప్రమాణాల పట్ల శ్రద్ధ వహించవలసిన అవశ్యకతను గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఈ విషయంలో మనపై కొన్ని ఆరోపణలు కలవని చెప్పారు. మన వస్తువుల నాణ్యతను పెంపొందించి, ఉత్తమ వాణిజ్య విధానాలను అవలంబిస్తే గాని, మనం ఎగుమతి వాణిజ్యంలో రాణించ లేమని ఆయన హెచ్చరించారు.

చేనేత వస్త్రాల తయారీ సందర్భంలో, ప్రారంభం దశ నుంచి చివరివరకు నాణ్యతపై శ్రద్ధ వహించేటట్టు పర్యవేక్షణ జరపవలసిందిగా ఆయన ఈ సలహా సంఘాన్ని కోరారు.

వస్తువులలో నాణ్యతపై ఈ విధంగా నిర్బంధ పర్యవేక్షణ వల్ల, మన ఎగుమతులు పెంపొందగలవని ఆయన చెప్పారు.

చేనేత వస్త్రాల ఎగుమతి వాణిజ్యం పెంపొందడానికి ప్రభుత్వం తీసికొన్న చర్యలు సంతృప్తికరంగా వున్నట్టు తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఈ సంవత్సరంలో అన్ని రకాల చేనేత వస్త్రాల ఎగుమతి పెరిగినదని. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఆరు నెలలలో 7.1 కోట్ల రూపాయల వస్తువులు ఎగుమతి కాగా గత సంవత్సరం ఇదే కాలానికి 4.1 కోట్ల రూపాయల వస్తువులు ఎగుమతి కాబడినవని ఆయన వివరించారు.

డాక్టర్ తోలేటి పేర్రాజు మృతి

కాంగ్రెసు కార్యకర్త, ప్రముఖ హోమియో వైద్యులు

భీమవరం, అక్టోబర్ 16 — ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టరు తోలేటి పేర్రాజు గత 11 వ తేదీన ఇక్కడ తమ 60 వ ఏట మృతిచెందారు. శ్రీ పేర్రాజు ఆంధ్రప్రదేశ్ హోమియోపతి పెద్ద సభ్యులు. అనేక గ్రంథాలను రచించారు. వీరు నర్సాపురం తాలూకాలో కాంగ్రెసు ఉద్యమంలో పనిచేసి అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. నర్సాపురం టౌను కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా, నిర్మాణ కార్యకర్తగా ఎంతో కృషిచేశారు.

నర్సాపురంలో సంతాప సభ

డాక్టర్ తోలేటి పేర్రాజు మృతిచెందిన సందర్భంలో నర్సాపురం గాంధీజీబజారులో శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తిపంతులు గారి అధ్యక్షతను సంతాప సభ జరిగింది.

శ్రీయుతులు పైడిమర్రి సూర్యప్రకాశరావు. ఈమని శేషయ్య. పసుమర్తి సుబ్బారాయుడు, శ్యామలయ్య. ఉండవల్లి సీతారామస్వామి, బొద్దులూరి గోపాలరాజు, కొమానపల్లి కృపానందంగారలు శ్రీ పేర్రాజుగారి మృతికి తమ సంతాపాన్ని ప్రకటిస్తూ ప్రసంగించారు.

సీట్ల కేటాయింపు తగదని ఆదేశాలు పంపింది.

అర్య, ద్రవిడ వాదాన్ని, దేశ విభజన వాదాన్ని లేవదీసిన శ్రీ ఇ. వి. ఆర్. సుప్రీం కోర్టు తీర్పును కంటగించుకొనడంలో ఆశ్చర్యం లేదు, ఏమైనా, మద్రాసు ప్రభుత్వ కర్తవ్యం మాత్రం స్పష్టం: ఈ ఉద్యమం పట్ల మరింత నిర్దిష్టమైన, కఠినమైన విధానాన్ని అవలంబించాలి దాన్ని మొగ్గలోనే త్రుంచి వేయాలి. దేశైక్యాన్ని భంగింపజేసే వారిపట్ల ఆలసత పనికిరాదు.

* * *

తండ్రులు, కొడుకులు

తిరుపతి నుంచి తిరిగి వస్తున్న ఇద్దరు యువకులలో ఒకరు:

"మీనాన్నగారు మంత్రి పాతకాలపు మనిషి."

"ఔను?"

"అయనకి చేపుకి మీద బొత్తిగా నమ్మకం లేదు."

"దురాక్రమణను భారతీయులు సహించరు"

సరిహద్దు సంఘర్షణలపై కమ్యూనిస్టు నాయకుని ఉద్ఘాటన

త్రివేండ్రం, అక్టోబర్ 16—భారత భూభాగంలోకి ఎవ్వరు చొచ్చుకొని వచ్చినప్పటికీ వారిని తరిమివేయడానికి కఠినకర్తవ్యాలు తీసుకొనాలని, ఈ లక్ష్య సాధనకు భారత ప్రజలు కలసికట్టుగా కృషి చేయగలరని మాజీ పార్లమెంట్ సభ్యుడు, కమ్యూనిస్టు నాయకుడు అయిన శ్రీ పి. టి. పున్నూస్ మొన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

అధిక ధరలకు నిరసనగా కమ్యూనిస్టు పార్టీ, అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కిసాన్‌సభ సంయుక్తంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఈశాన్యసరిహద్దు ప్రాంతంలో భారత, చైనాసేనలమధ్య జరిగిన సంఘర్షణలను గురించి ప్రస్తావిస్తూ మెక్‌మహన్ శ్రేణి దాటి భారత సరిహద్దులలో ప్రవేశించడానికి యత్నించిన వారిని గట్టిగా ప్రతిఘటించాలని ఆయన అన్నారు.

దలైలామా ఢిల్లీ ప్రయాణం

సిమ్లా, అక్టోబర్ 16—దలైలామా సిమ్లా హిమాచల్ ప్రదేశాలలో అయిదు రోజుల పర్యటన అనంతరం తిరిగి ఢిల్లీ వెళ్ళడానికి నేటి ఉదయం ఇక్కడనుంచి కాల్కా వెళ్ళారు.

సిమ్లా జిల్లాఅధికారులు హిమాచల ప్రదేశ్‌లోని ప్రభుత్వ ప్రతినిధులు ఆయనకు విందొకటి ఇచ్చారు.

గాంధీపార్కులో జరిగిన సభలో విద్యార్థులు ప్రజల సహకారాన్ని అభ్యర్థించారు.

అమలాపురం కాలేజి విద్యార్థుల సమ్మె

కొనసాగింపు

అమలాపురం, అక్టోబర్ 16—స్థానిక కళాశాల విద్యార్థులు తమ సమ్మెను కొనసాగిస్తున్నారు.

ఇది ఇలావుండగా. కళాశాల పాలకవర్గం వారు ఉపాధ్యాయుడు శ్రీనేదునూరి గంగాధరం అధ్యక్షతను సమావేశమయ్యారు. ప్రిన్సిపాల్ శ్రీ రామేశం కూడా సమావేశానికి హాజరయ్యారు.

ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్‌వారు గత నెల ఆరవ తేదీనాటి తమ తీర్మానాన్ని పునఃపరిశీలన చేయాలని. ఆగస్టు 25 నాటి పాలకవర్గం వారి ఒప్పందాన్ని ఆమోదించాలని, "సంతాయిషీ నోటీసు"ల విషయంలో ఒత్తిడి చేయరాదని సిండికేట్‌ను అభ్యర్థిస్తూ, శ్రీ కొండేపూడి శ్రీరామమూర్తి ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ ఎం. సుబ్బారావు బలపరచగా ఆమోదించారు. ప్రిన్సిపాల్ తటస్థంగా వున్నారు.

సమావేశానంతరం సభ్యులు నిరశన దీక్ష చేస్తున్నవారిని కలుసుకొన్నారు.

శ్రీ రామర్స్ విద్యార్థులకు ఒక విజ్ఞప్తి చేస్తూ, సమ్మెను విరమించాలని. కళాశాల ప్రయోజనాల దృష్ట్యా తగిన కృషి చేయగలమని హామీ నిచ్చారు.

విద్యార్థులు ప్రజల సహకారాన్ని అభ్యర్థించారు.

రాజధానిలో....

దొంగ సర్టిఫికెట్లతో కొత్తరకం వ్యాపారం

హైదరాబాదులో ఈ మధ్య కొన్ని వింత దొంగతనాలు బయటపడ్డాయి. వీటి వల్ల ప్రత్యక్షంగా అపకారం జరగకపోయినా, పరోక్షంగా ప్రజ్ఞలకికి. కొన్ని సంస్థలకు నష్టం జరిగినా, ప్రత్యక్షంగా చాలామందికి మాత్రం ఉపకారమే జరిగిందని చెప్పుకోవాలి.

రిజిస్ట్రేషన్ కావలంటే పుస్తకాలు తదితర పరికరాలు వ్రాయనక్కరలేదు - ఉద్యోగాల కోసం "పెన్షిమెనియల్స్" కావలంటే పెద్ద వాళ్ళ నాశ్రయించి సంపాదించనవసరంలేదు - ఇలాగే ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు కూడాను, ఎటువంటి చిన్న ఇబ్బందులుకూడా లేకుండా ఎవరికి వదిలేవారికి చాలా సులభంగా హైదరాబాద్‌లో లభిస్తాయి. ఈ విషయాలన్నీ గమనించడానికి ఒక అజ్ఞాత సంస్థ, ఇక్కడి

హైదరాబాద్ లేఖ

చాలాకాలంగా పనిచేస్తున్నది. మొన్నీమధ్య, ఇక్కడి కేంద్ర అపరాధ పరిశోధక సంస్థ వారు ఈ విషయాన్ని బయటికి లాగేవరకు, దీన్నిగురించి ఎవరికీ అంతగా తెలియదు.

రాష్ట్ర రోడ్డురవాణా సంస్థలో ఉద్యోగాల కోసం దరఖాస్తులు పెట్టుకొన్న చాలా మందిలో, కొందరు తీసుకువచ్చిన స్కూలు ఫైనల్ సర్టిఫికెట్లు అనుమానాస్పదంగావున్నాయని తేలి, అపరాధ పరిశోధక సంస్థ వారికి తెలియజేశారు. గతవారంలో ఒక విద్యార్థి ఒక స్కూలుకు పట్టుకు వెళ్ళిన "ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్" విషయంలో కూడా ఇలాంటి అనుమానమే సంభవిస్తే పోలీసులు వెళ్ళి "అసలు వారికోసం" ఆచూకీతీశారు. స్కూలుఫైనల్ సర్టిఫికెట్లవారు. వీరు కూడా ఒకరేనని తేలింది.

ఈ పరిశోధనకో కొన్ని విచిత్ర సంగతులు బయటపడ్డాయి. ఈ సందర్భంలో కొందరు ఉద్యోగస్తులు. యమ్ యల్. ఏ. ల పేర్లతో కూడిన ఫోర్జరీ సంతకాల ముద్రలు దాదాపు ఇరవైఅరు, ఒక ఇంట్లో బయటపడ్డాయి. ఇలాంటి ముద్రలు అనేకం మరి ఇతర చోట్లవున్నట్టు అనుమానం వుందని పోలీసులు అంటున్నారు.

ఈ సర్టిఫికేట్లు, పెన్షిమెనియట్స్ తయారుచేయడానికి పనిచేస్తున్న "అజ్ఞాత సంస్థ" లో చాలా "అరితేరిన మేధావులు" పని చేస్తున్నాయి. వీరి మేధెంట్లు రాష్ట్రవ్యాప్తంగా వీరికి "విజినెస్" క్యాన్‌వాసు చేసి పెడుతున్నారు.

స్కూలుఫైనల్ సర్టిఫికేట్ కావాలంటే రెండువందల రూపాయలు చెల్లించుకోవాలి. యాభైరూపాయలిస్తే యెక్కడనుంచి కావాలంటే అక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ తెచ్చిఇస్తారు. ఏడిగ్రీకి తగ్గట్టుగా ఆ డిగ్రీకి రొమ్ము చెల్లించుకోవాలి.

ఇక్కడి కేంద్ర అపరాధ పరిశోధక సంస్థను నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్ శ్రీ మునుస్వామి, అసిస్టెంటు కమిషనర్ శ్రీ సుబ్బారావు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారు. ఇంతవరకు "నాలుగు పెద్ద తలకాయలను" అరెస్టుచేసి "అమూల్యమైన భోగట్టాను" వశం చేసుకున్నారు సకలీ సర్టిఫికెట్లను. అసలు వాటికి చాలా సూక్ష్మంగా ఎక్కడో తేడాగాని తేడా తెలియదట.

వదమూడు వద్నాలుగు లక్షల జనాభాకు ప్రాకుతున్న ఈ జంటనగరాలలో మరో విచిత్రమైన వ్యాపారంకూడా చాలా భారీ మెత్తనే కొనసాగుతున్నది. పోలీసు వాళ్ళు యెంతహడావిడిచేస్తున్నా ఈవ్యాపారం ఇంకా పెరుగుతూనే వుంది.

ఈ "బిజినెస్"కు ఇక్కడి "ధూల్‌పేట" కేంద్రస్థానం. "గుడుంబా" అనే మత్తు ద్రవాన్ని ఇక్కడ తయారుచేస్తూ వుంటారు. దొంగతనంగా తయారయే కాపుసారాలలో ఇది చాలాశ్రేష్ఠమైన జాతి. దీనికిబాటాయికి విరివిగా ఎగుమతి చేస్తూవుంటారు. కొన్ని లక్షలమీద ఈ వ్యాపారం జరుగుతూ వుంటుంది

ఈ గుడుంబా తయారయే ధూల్‌పేటలో "భూగర్భ నగరం" ఒకటుంది ఆ పేటలో ప్రవేశించినవారు బయటనుంచి వెళ్ళేవారయితే ఆ పేటలో యెంత పరిచయం యేర్పరచుకున్నా సరే, బయటపడడం సాధ్యంకాదు ఈ ధూల్‌పేటను రూపుమాపడానికి కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అసలు హైదరాబాదులో ఈమధ్యన అంతర్ రాష్ట్ర దొంగలు చాలామంది పట్టుబడ్డారు. ఒక రాజకీయనాయకుడు అన్నట్టు ఈవూరు పంచవేణీ సంగమం - అంటే మహారాష్ట్ర, కన్నడ, తమిళ, మహమ్మదీయ, ఆంధ్ర సంస్కృతులకు ఈవూరు కూడలి. దీనిని ఈవిషయం బాగా యథార్థం చేస్తున్నది పట్టుబడిన అంతర్ రాష్ట్రదొంగలు కూడా ఈ అయిదు రకాల వారుగానే వున్నారు.

(దొంగతనంకూడా చతుష్షష్టి కళల్లో ఒక టేగా! ఈ మధ్య బయటపడ్డ దొంగతనాలు ఈ విషయాన్ని మరింత బాగా చాటుతున్నాయి)

* * *

ఈ నవ్యన ఇక్కడ ప్రారంభమైన మహాకవి గురుజాడ శతజయంతి వుత్సవాలు, ఇక్కడి పండితులలో ఒక విధమైన కలకలాన్ని లేవదీశాయి.

నవ్యసాహితీ సమితి నాటకశాఖవారు గురుజాడ వారి "లవణరాజుకల"ను నృత్యనాటికగా ప్రదర్శిస్తూ, మహాకవి అత్యంత ప్రేమలో కూర్చుకున్న "ముత్యాలసరాల" ఛందస్సును, మూలంలో దానిని, త్యజించి "చాలా కొత్త పోకడలు" చూపించారు ఇదేమిటంటే గురుజాడవారి "లవణరాజుకల"ను ప్రదర్శన యోగ్యం చెయ్యడానికి ఇలా సంస్కరించాల్సి వచ్చిందన్నారు. అనుసరణ చేసిన కవిగారు ముత్యాలసరాలు పూర్తిగా వాడితే ప్రేక్షకులు విసుగెత్తుతారన్నారు.

ఈ సంస్కరణ కోసం జరిగిన "అనుసరణ"కు ఇక్కడి పండితులు ఆశ్చర్యపోతున్నారు. ఒక మహా కవి శతవర్ధంతి వుత్సవాలు ఘనంగా జరుపుకుంటున్న సమయంలో, ఆ కవి హృదయాన్ని అర్థం చేసుకని. అయన రచనలను యథాతథంగా ప్రదర్శించగలిగితేనే వాటి జోలికి పోవాలిగాని; లేని పక్షంలో వాటికి దూరంగావుంటే "చందం" పెట్టడం మంచిదన్నారు.

మొన్న "లవణరాజుకల"లో మొత్తం మూడు, నాలుగు చరణాలతో ముత్యాల సరాలను వాడుకున్నారు. మిగిలిన వాటిని "చాలా చొరవగా" మార్చివేశారు. గీతాలు దాన్నులు కూడా మేర్పాటు చేసి కూచిపూడి భరత నాట్యాన్ని జోడించారు. వది నిమిషాలవాటు స్పెషల్ యిఫెక్టులతో కన్నుతరహా స్టంటు దృశ్యాన్నికూడా చూపించారు

ఇవన్నీ చూస్తుంటే - యుగకర్తగ ప్రఖ్యాతి గాంచిన మహాకవి రచనను, యథాతథంగా ప్రదర్శించుగోలేకపోయి 'ఒక యువకవి' తెలుగులోనే ప్రదర్శిస్తూ, యెందుకు "అనుసరణ"గా మార్చుకున్నారా అనిపించింది.

ఈ విషయంలో బాలాంత్రపు రజనీకాంతరావుగారి నడిగితే — ముత్యాల సరాలను గతుల వైవిధ్యాన్ని గమనిస్తూ, సంగీత పరిజ్ఞానం కల ఏ విద్యాంసులైనా రమణీయంగా, సొంపుగా ప్రదర్శించవచ్చన్నారు. ఉదాహరణగా. ఆదినుంచి చివరి వరకూ ఒకే చందస్సు కలిగిన ద్విపదను, గొల్ల సుద్దులను పాడి వినిపించారు.

"తెలుగు సాహిత్య చరిత్రలో ఇతర కవుల రచనలను దొంగిలించడం కనిపిస్తూ వున్నప్పటికీ, ఇతర కవుల రచనలలో తమ సిరసవు రాతలను దూర్చి మహాకవులకే అపచారం చెయ్యడమనేది ఇటీవల ప్రారంభమైంది. దీన్ని సాహితీ క్రియలందరూ ఖండించి తీరాలి" అని మొన్న జరిగిన "లవణరాజకల" ప్రదర్శనాన్ని గురించి ప్రస్తావిస్తూ ఒక ప్రముఖ రచయిత అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : "గురుజాడ లవణరాజుకల, చక్కని వస్త్రైక్యం కలిగి, సమగ్రమైన తన అఖండ రూపంతో రసికు లందరికీ ఆహ్లాదం కలిగించే రచన. ముత్యాలసరాలతో మమేకంగా కూర్చిన ఆ కావ్యాన్ని చేదించి, ఆ రూపానికి ఆకర్షకంగాను, ఆత్మీలంగాను, కనిపించే కొత్తపాటను, కొత్తనడకను, సామాన్యగేయాలనూ జోడించి, నినిమా పద్ధతిలో, చౌకధరా అభిరుచులకు అనుగుణంగా, సంకరం చెయ్యడం, తెలుగు వారందరూ దుఃఖించవలసిన విషయం."

ఇలాగే ఇంకా మరి కొంతమంది రచయితలు పేరు చెప్పుకోడానికి ఇష్టంలేకుండా బాధ పడుతున్నారు.

(ఈ లవణరాజుకల ప్రదర్శనానికి గురుజాడ శతవర్ధంతి ఉత్సవ సంఘంవారు కొంత ధన సహాయం కూడా చేశారట)

* * *

ఈ సందర్భంలో ఒక చిన్న విషయం గురుజాడవారి "డైరీ" చదివిన యెవరైనా గుర్తుకు వస్తుంది. మహాకవి తన డైరీలో ఒకమాటు తాను చూచిన కాళిదాసు నాటకప్రదర్శనాన్ని గురించి వ్రాసుకుంటూ, అంతా అధ్వాన్నంగా జరిగిన ఆ నాటకాన్ని మహాకవి కాళిదాసే స్వయంగా చూసినట్టయితే మేమయ్యేది అని ప్రశ్న వేసుకుని, నూతిలో దూకే వాడిని సమాధానం చెప్పుకున్నారు.

నిజంగా మొన్న జరిగిన "లవణరాజుకల" ప్రదర్శనాన్ని మహాకవి గురుజాడే స్వయంగా చూసి వుంటే...?

కిన్యాకుల్కంలోని వాళ్ళాలు గుర్తుకు వస్తున్నాయి...

"చేమిటీ అల్లాన చేస్తలు చూచా..."

"మేరో కుర్రహ్యాంగా..."

—సుబ్బారావు.

దినవాక్యం

ఎరువుల పంపిణీ విధానంలో అవకతవకలు

రసాయనికపు ఎరువులు సకాలంలో, సక్రమంగా నందిగామ తాలూకా రైతులకు లభ్యం కాక, చాల వ్యయప్రయాసలకు గురి అగుతున్నారు. రైతు పంచాయతీ ప్రెసిడెంటు, గ్రామాధికారులు, గ్రామసేవకుడు, వి. డి. ఓ. మొదలైన వారి చుట్టు దర్శించి, వారిని తృప్తిపరచి చివరకు పర్మిట్ కార్డు పొందినప్పటికి గ్రామ సహకార సంఘాలు సకాలంలో రైతులకు ఎరువులను అందించలేక పోతున్నవి. ఈ విధమైన ఆపాయానికి గ్రామ సంఘం వారు జిల్లా మార్కెటింగ్ సొసైటీని జిల్లా సొసైటీవారు జిల్లా పెద్దలను, వీరు సమితులను, తిరిగి గ్రామ పంచాయతీలోర్డులను బాధ్యులుగా పేర్కొంటున్నారు.

నిజంగా పై చెప్పిన వారెవరికి ప్రత్యక్షానుభవం వుండదు. వీరు వరుసగా ఒకరినుంచి ఒకరు అవాస్తవికమైన తాఖీదులను మాత్రం తయారు చేస్తుంటారు. వీరందరి మధ్య రైతు నలిగి నష్టపడుతున్నాడు.

కృష్ణా జిల్లా పరిషత్ వ్యవసాయ కమిటీ తొలకరిలో సమావేశమై వరి పొలానికి ఎరువుల కోటా నిర్ణయించింది. సదరు కోటాలకు సెప్టెంబర్ 30 వ తేదీ ఆఖరు తేదీగా నిర్ణయించింది. ఆ తేదీ నిర్ణయించేటప్పుడు వారు కృష్ణా డెల్టాను దృష్టిలో వుంచుకొని నిర్ణయించారే గాని, మెట్ట ప్రాంతాల పరిస్థితిని వారు ఎంతమాత్రం గమనించలేదు. ఈ సంవత్సరం తొలకరి వర్షాలు ఆలస్యమైనందున నందిగామ తాలూకాలో సెప్టెంబర్‌లో నాట్లు సాగిన విషయం అందరకు తెలిసినదే అందువల్ల జిల్లా పరిషత్తువారు నిర్ణయించిన తేదీలోపల నందిగామ తాలూకా రైతులు ఎరువులను వాడుకొన లేక పోయారు.

వర్షినియా పొగాకుకు జిల్లా పరిషత్తు సెప్టెంబర్ మొదటివారంలో సమితులకు కోటా నిర్ణయించింది. కంబకదర్శ సమితిచే గ్రామ సంఘాలకు విభజించబడిన అర్డరు కాగితం చేతపట్టుకొని నేను సెప్టెంబర్ 20 వ తేదీ నుంచి తిరుగుతున్నప్పటికి. ఈ రోజు [7-10-62] వరకు కృష్ణా జిల్లా మార్కెటింగు సొసైటీ వారు మా సంఘానికి [నక్కలంపేట] అమోనియం సల్ఫేటు యివ్వలేదు. వర్జినియా పొగాకుకు అప్పుడే యివ్వడానికి వీలు లేదట. వరికేమో కాలదోషం పట్టినదట. వర్జినియా పొగాకుకు ఎరువులు వేసే తరుణం వారిచ్చేసరికి దాటిపోవు ననడానికి ఏ విధమైన సందేహం లేదు. మొదటి తరుణం కంటే ముందు, రెండవ తరుణం తరువాత ఈ విధంగా మెట్ట తాలూకాలైన నందిగామ తాలూకాకు అవసరమైన అమోనియం సల్ఫేటును ప్రత్యక్షానుభవం లేని ప్రభుత్వ విధానాల ఫలితంగా రైతులు ఎరువులు పొందలేక, బ్లాకు మార్కెట్టులో 38 రూపాయల బస్తాను 70 రూపాయలకు కొనుక్కొని వ్యయప్రయాసలకు గురియవుతున్నారు.

ఈ సంవత్సరం సత్రజని ఎరువులు కృష్ణా జిల్లాకు గత కొలది సంవత్సరాలలో రానంత ఎక్కువగా దిగుమతి అయినవి. కాని, లోపభూయిష్టమైన ప్రభుత్వ పంపిణీ విధానం వల్ల రైతులు ఉపయోగం పొందలేక పోయారు. కనుక ప్రభుత్వం వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి సత్రజని ఎరువులను మిగతా రసాయనికపు ఎరువుల మాదిరి స్వేచ్

ఇండియా ప్రతికూల ప్రదర్శన ఉపసంహరణ

— ఖట్మండూ పౌర సమితి నిర్ణయం

ఖట్మండూ, అక్టోబర్ 16—

నేడిక్కడ జరుగవలసివున్న భారత వ్యతిరేక ప్రదర్శనను ఉపసంహరించుకొంటూ పౌర సమితి ఒక ప్రకటన చేసింది.

ఖట్మండూ లోయ కమిషనర్ పేరు ఒక ప్రకటనచేస్తూ ఈ ప్రదర్శనలను అవాంఛనీయ శక్తులు తమ ప్రయోజనాలకు వినియోగించుకొనగలవని పేర్కొన్నారు.

ఈ ప్రకటనను తాము గమనించామని, దాని దృష్ట్యానే తాము ప్రదర్శనల తలంపును విరమించుకొంటున్నామని పౌరసమితి తన ప్రకటనలో తెలియజేసింది.

ఇండియా "విస్తరణవిధానాన్ని" ఖండిస్తూ, ప్రదర్శనలలో పాల్గొనజేసింది ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ నిన్న ఖట్మండూలో చాలా పోస్టర్లు కనిపించినవి.

ఇండియా "విస్తరణ విధానానికి" విరసనగా నేడు సమ్మెచేయాలని కూడా ఈ పోస్టర్లలో పేర్కొనబడింది.

సరిహద్దు సంఘటనల దర్యాప్తు

న్యూఢిల్లీ ప్రతిపాదనను ఖట్మండూ పరిశీలిస్తున్నదట

ఖట్మండూ, అక్టోబర్ 15— ఇండో-నేపాల్ సరిహద్దుపై జరిగిన సంఘటనల విషయంలో సంయుక్తంగా దర్యాప్తు జరిపే నిమిత్తం భారత ప్రభుత్వం ఇటీవల సూచించిన నూతన విధానాన్ని నేపాల్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడిక్కడ ఒక ప్రకటన వెలువడింది.

ఇదివరలో జరిగిన దర్యాప్తులను గురించి ప్రస్తావిస్తూ, మొదటి రెండు దర్యాప్తులు ముగిసిన తర్వాత సంయుక్త నివేదికలను రూపొందించాలని, అభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకొనాలని నేపాల్ సూచించినదని, అయితే భారతీయ అధికారులు ఇందుకు అంగీకరించలేదని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

మూడవ దర్యాప్తు సమయంలో నివేదికను మార్చిది చేసుకొనాలని భారతీయ అధికారులు ప్రతిపాదించారని, "స్థానికస్థాయిలో" [illegible] అనుమతించడానికి నేపాలీ అధికారులతో తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ ఈ విషయాన్ని కేంద్రస్థాయిలో పరిశీలించ వలసిందిగా కోరారని ప్రకటనలో వివరించారు

అయితే రాక్సాల్ కాల్పుల సంఘటన విషయమై ఇండియా ప్రత్యేకించి చేసిన విజ్ఞప్తి ఇందులో ప్రస్తావనకు రాలేదు.

ఇది యిలా వుండగా నేపాల్ ప్రభుత్వం మరొక ప్రకటనచేస్తూ రాక్సాల్‌వద్ద భారతీయ సైనికులు వీర్‌గంజ్‌కు చెందిన ఒక అధికారిని, మరికొంతమంది సిబ్బందిని బాధపెట్టారని పునరారోపించింది.

ఈ ఆరోపణను భారత విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఖండించారు.

జాంజిబార్ వాణిజ్య ప్రతినిధివర్గం

ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ అక్టోబరు 16 — ఇద్దరు సభ్యులు గల జాంజిబార్ వాణిజ్య ప్రతినిధి వర్గం మొన్న సాయంత్రం ఇక్కడికు వచ్చింది. ఈ ప్రతినిధి వర్గంలో జాంజిబార్ ప్రభుత్వం వ్యవసాయ శాఖమంత్రి షయక్ జామాఅలే, శ్రీ డబ్ల్యు. బి. విల్లెమ్సులు వున్నారు.

కేంద్ర అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూ భాయ్‌షా ప్రతినిధివర్గ సభ్యులకు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు వీరు ఢిల్లీలో వారం రోజులపాటు వుంటారు వీరు కేంద్ర అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షాలోను, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులతోను, కేంద్రవాణిజ్య సంస్థ అధికారులతోను, ఇండియా, జాంజిబార్ మధ్య వాణిజ్యాన్ని పెంపొందించగల అవకాశాలపై చర్చలు జరుపుతారు.

వీరు కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి డాక్టర్ రామసుబగసింగ్‌తోకూడా సమావేశం జరుపగలరని తెలియ వచ్చింది. ఢిల్లీలోను, పరిసర ప్రాంతాలలోను వున్న పెద్ద ఫ్యాక్టరీలను సందర్శిస్తారు.

18 వ తేదీన ఢిల్లీనుంచి బయలుదేరి బొంబాయి వెడతారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పేర్కొనబడిన పోట్లలో మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ సొంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను

1 పెద్దపల్లి (శ్రీకాకుళం జిల్లా)
2 తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి జిల్లా)

సర్క్యులేషన్ మేనేజరు
"ఆంధ్రజ్యోతి"

సమర్కండ్‌లో 800 ఏళ్ళనాటి ప్రాచీన దేవాలయం

సమర్కండ్, అక్టోబర్ 16 — సోవియెట్ పురావస్తు శాస్త్రజ్ఞులు దాదాపు రెండు మీటర్ల మందం గల మట్టి పొర క్రింద ఒక పెద్ద ప్రాచీన దేవాలయాన్ని కనుగొన్నారు. ఉజ్బెకిస్తాన్‌లోని ప్రాచీన ఆవాసాలలో ఒకటైన అఫ్రసియాబ్‌వద్ద జరిపిన త్రవ్వకాలలో ఈ దేవాలయం బయటపడింది.

11 12 శతాబ్దాల మధ్య ఈ దేవాలయం నిర్మింపబడింది. పురావస్తు శాస్త్రజ్ఞులు దానిక్రింద ఎనిమిదవ శతాబ్దానికి చెందిన మరొక కట్టడాన్ని కూడా కనుగొన్నారు.

అఫ్రసియాబ్ వద్దనూ ఇప్పుడు సమర్కండ్ వుంటున్న చోట 1220 లో చింగిజ్‌ఖాన్ దండయాత్రకు ముందు వుండేది.

ఉజ్బెక్ పురావస్తుశాస్త్రజ్ఞులు అఫ్రసియాబ్ నగర, కుడ్యాలను త్రవ్వి బయటికి తీశారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యస్థానం

జెనీవాకు మార్చే యత్నం ఇంతలో లేదట

న్యూయార్క్, అక్టోబర్ 15— జనరల్ అసెంబ్లీ కార్యస్థానాన్ని జెనీవాకు మార్చే ప్రతిపాదనలు ప్రస్తుతం లేవని సమితి ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

1965 లో జనరల్ అసెంబ్లీ కార్యస్థానాన్ని జెనీవాకు బదిలీచేసే విషయమై సమితి ద్రవ్యపు జరుపుతున్నదన్న వార్తలపై ఆయన పై విధంగా తెలియజేశారు.

జనరల్ అసెంబ్లీ సమావేశాలు న్యూయార్క్ వెలుపల జరిపే ప్రతిపాదనలు లేవని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

లార్డ్ మౌంట్‌బాటెన్

నవంబర్‌లో ఇండియా సందర్శించగలరట

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—లార్డ్‌మౌంట్‌బాటెన్ వచ్చే నవంబర్‌లో ఇండియా సందర్శింప నున్నారని తెలియవచ్చింది. ఆయన నవంబరు ఎనిమిదవ తేదీన న్యూఢిల్లీ రాగలరని, నగరంలో మూడు రోజులపాటు వుండగలరని భావిస్తున్నారు.

మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్, అక్టోబర్ నెలాఖరుకు ఇండియా రావలసి వున్నది. సైప్రస్ ప్రధాని. ఆర్చిబిషప్ మకారియోస్, పశ్చిమ జర్మనీ ఆర్థిక మంత్రి లూకే, మొరాకో రాజు - వీరు కూడ నవంబర్ డిశంబర్ మాసాలలో ఇండియా సందర్శింప గలరని భావిస్తున్నారు.

లెబనాన్ ప్రధాని, గ్రీసురాజ దంపతులు లావోస్ రాజు, చెకోస్లొవేకియా అధ్యక్షుడు వచ్చే ఏడాదిలో మన దేశాన్ని సందర్శింప గలరట వీరి పర్యటన తేదీలను గురించి ఇంకా తుదినిర్ణయం జరుగలేదు.

రష్యా, చైనాల మధ్య స్నేహ సంబంధాలు

మరింత పెంపొందాలని క్రుశ్చెవ్‌కు మావో సందేశం

మాస్కో, అక్టోబర్ 16—రష్యా, చైనాల మధ్య స్నేహసంబంధాలను మరింత బలపరచుకొనవలెనని కోరుతూ ప్రధాని క్రుశ్చెవ్, ప్రెసిడెంట్ బ్రెజ్నెవ్‌లకు చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ మావ్‌సెటుంగ్ ఒక సందేశం పంపారని టాస్ వార్తాసంస్థ మొన్న తెలియజేసింది.

చైనా ప్రజా రిపబ్లిక్ 13 వ వార్షికోత్సవం సందర్భంలో సోవియెట్ నాయకులు పంపిన శుభాకాంక్షలకు సమాధానంగా మావ్‌సేటుంగ్ పై సందేశం పంపారని కూడా 'టాస్' పేర్కొన్నది.

సామ్రాజ్య వాదాన్ని ప్రతిఘటించడానికి, ప్రపంచ శాంతి పరిరక్షణకు మార్క్సిస్టు సిద్ధాంతాలపై ఉభయ దేశాల ప్రజల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందాలని చైనా నాయకుడు పేర్కొన్నారు.



మద్రాసు రెజిమెంటుకు చెందిన శ్రీ గజేశరాజ్‌కు మొన్న 12 వ తేదీన రాష్ట్రపతి సేనాపతకాన్ని బహూకరిస్తున్న దృశ్యం

నెహ్రూ, సిరిమావోల చర్చలు

సింహళ భారతీయుల సమస్యనుగురించి ప్రస్తావించినట్టు పరిశీలకుల భావన

కొలంబో, అక్టోబర్ 16—

ప్రధాని నెహ్రూ, సింహళం ప్రధాని శ్రీమతి బండారు నాయకేలు నిన్న ఇక్కడ గంటసేపు చర్చలు జరిపారు. వారు ఏ విషయాలపై చర్చలు జరిపినది స్పష్టంగా తెలియకపోయినప్పటికి సింహళంలో నివసిస్తున్న భారతీయుల సమస్యపైకూడ చర్చించి వుంటారని భావిస్తున్నారు.

సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే చేసిన సూచనపై ఈ సమావేశాన్ని ఇక్కడి క్వీన్స్ హౌస్‌లో నిన్న సాయంత్రం ఏర్పాటు చేశారు.

సమావేశంలో శ్రీమతి బండారునాయకేతో పాటుగా, గవర్నర్ జనరల్ శ్రీ విలియమ్ గోపల్లవా, శ్రీ ఫెలిక్స్ ఆర్. డియాస్ బండారునాయకే, విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. క్యు. డియాస్, ఇండియాలో సింహళ హైకమిషనర్ సర్ రిచర్డ్ ఆలువిహారే ప్రభృతులు కూడ పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం తరఫున ప్రధాని నెహ్రూ కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియా సింహళంలో భారత హైకమిషనర్ శ్రీ బి. కె కపూర్ ప్రభృతులు పాల్గొన్నారు.

చర్చలలో ఏ విషయాలు ప్రస్తావించ బడినవో పూర్తిగా తెలియక పోయినప్పటికి సింహళంలో నివసిస్తున్న భారతీయుల సమస్యకూడ చర్చకు వచ్చినట్టు భావిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అప్పటి వరకు (పత్రికా గోష్ఠి జరిపిన సమయం వరకు) తాను సింహళ నాయకత్వంతో ఎట్టి చర్చలు జరపలేదని చెప్పారు. తాను ఒక చోటు నుంచి మరొకచోటుకు వెళ్ళవలసిన కార్యక్రమాలుండడమే ఇందుకు కారణమని తెలిపారు. సింహళంలో భారతీయుల సమస్య పరిష్కృతమైతే తాను చాల హర్షించగలనని అన్నారు.

నెహ్రూ పత్రికా గోష్ఠిలో మరికొన్ని వివరాలు

చైనావారు తాజాగా పంపినపత్రంలో, ఈశాన్యసరిహద్దులోని తూర్పు ప్రాంతమే ముఖ్యమైన వివాదసమస్యగా వున్నదని తాము పరిగణిస్తున్నామని, కాగా పశ్చిమ ప్రాంతంలోని వివాదగ్రస్త సమస్యలపై చర్చించాలని ఇండియా పట్టుబడుతున్నదని పేర్కొన్నారని, చైనా వాదన నిజమేనా? అని ఒక విలేకరి ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: " కొంతవరకు నిజమే గత నెల ఎనిమిదవ తేదీ వరకు, తూర్పు ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి లేదు. అయితే మనం చర్చిస్తున్నది ప్రస్తుతం పశ్చిమ భాగంలోని సరిహద్దు సమస్యలను గురించే. కాని, చైనావారు విస్తృతం తూర్పు భాగంలో కూడా దురాక్రమణ ప్రారంభించారు. ఈ భాగంనుంచి చైనా తన సేనలను ఉపసంహరించుకోవలసిందిగా హెచ్చరించాము. వారు ఉపసంహరించు కొనిన మీదటనే మనం చర్చలు ప్రారంభించగలమని తెలియజేశాము. వారిని మన భూభాగాన్ని ఆక్రమించుకొనడానికి అంగీకరించి, ఉద్వారా ఈ సమస్యపై వేర పారాలు జరపడానికి మనం ఇంకెంత మాత్రం అంగీకరించజాలము".

చైనా - పాకిస్తాన్ సరిహద్దుపై వ్యాఖ్య

"చైనా-పాకిస్తాన్ సరిహద్దులనువిర్ణయించుకొనడానికి ఉభయ ప్రభుత్వాలు చేస్తున్న కృషిపై మీరు ఏ రంగా వ్యాఖ్యానిస్తారు అని మరొక విలేకరి ప్రశ్నించారు. శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ ఇలా అన్నారు: "చైనా-పాకిస్తాన్‌ల మధ్య ఉమ్మడి సరిహద్దు అనేదు లేదు. కాశ్మీర్, చైనాల మధ్య సరిహద్దు వున్నది. అయితే, వాస్తవానికి కాశ్మీరులో కొంత భాగం (లడఖ్) చైనీయులు ఆక్రమించు కున్నారు. కాశ్మీరులో ఉత్తర భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నది. కాశ్మీరులో వివేకాన్ని ఇక్కడి క్వీన్స్ హౌస్‌లో నిన్న కొంత భాగాన్ని ఇరువురు ఆక్రమించుకున్నందువల్లనే, వారికి సరిహద్దు సమస్య అనేది తలెత్తింది.

"తమకు చెందినటువంటి భూభాగాల విషయమై ఒడంబడికకు రావడం సమంజసం కాదని చైనా, పాకిస్తాన్‌లకు ఇదివరకే మనం తెలియజేశాము" అన్నారు.

సింహళం నుంచి శ్రీ నెహ్రూ ఢిల్లీ పయనం

కొలంబో, అక్టోబర్ 16—ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఇక్కడినుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

విమానం ఎక్కబోయే ముందు ఆయన సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావోతో మాట్లాడుతూ, ఇక్కడ వున్నప్పుడు తనకు చాలా ఆహ్లాదకరంగా వున్నదని అన్నారు. ఇందుకు సిరిమావో బదులు చెబుతూ శ్రీ నెహ్రూ ఇక్కడ కొన్ని రోజులపాటు వుండడం తమ మహద్భాగ్యమని అన్నారు.

తర్వలో మీరు తిరిగి సింహళం రాగలరని ఆశిస్తున్నానని శ్రీమతి సిరిమావో అనగా, వెంటనే శ్రీమతి ఇందిరాగాంధీ తోడ్పాటు కల్పించుకొని, ఇక శ్రీమతి సిరిమావో ఇండియా రావలసి వున్నదని అన్నారు.

ఈ మూడు రోజులలోను ప్రధాని నెహ్రూ ఎక్కడికి వెళ్ళినా, ఆయనకు అఖండ స్వాగతం లభించింది నగరంలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి ఆయన వచ్చినప్పుడు ఆయనను చూడడానికి ఇంచుమించు నగర పౌరులందరికీ అవకాశం లభించింది.

ప్రధాని నెహ్రూ సింహళం పర్యటన జయప్రదమైనదని ఇక్కడి పరిశీలకులు అంటున్నారు "సూక్ష్మదృష్టితో చూస్తే, ఇది చాలా జయప్రదమైన పర్యటన" అని సింహళం సమ సమాజ్ పార్టీ నాయకుడు డాక్టర్ ఎన్. ఎమ్. పెరీరా అన్నారు.

"సిలోన్ డెయిలీ న్యూస్" ప్రధాని నెహ్రూకు పీఠికలు చెబుతూ నేటి ఉదయం ఒక సంపాదకీయం వ్రాసింది.

సింహళ ప్రజలు ప్రధాని నెహ్రూకు ఇచ్చిన అఖండ స్వాగతాన్నిబట్టి తమ పొరుగు దేశం మహానాయకుడుగా నేమి, ప్రపంచ సంస్థలలో అపారమైన గౌరవాన్ని చూరగొనే రాజనీతిజ్ఞుడుగా నేమి ఆయనకు గల స్థానాన్ని సింహళ ప్రజలు గుర్తించారనడానికి నిదర్శనమని ఈ పత్రిక వ్రాసింది.

సింహళం హోమ్‌మంత్రి శ్రీ మైత్రిపాలసేన నాయకతో కలిసి ఉదయం సరిగా 8-30 గంటలకు ప్రధాని నెహ్రూ విమానాశ్రయానికి వచ్చారు.

సింహళం నౌకాదళం సమర్పించిన గౌరవాభి వందనాన్ని స్వీకరించిన పిదప ఆయన అక్కడ హాజరైన దౌత్యప్రతినిధులకు, పార్లమెంటు సభ్యులకు వీడ్కోలు చెప్పారు.

విమానం ఎక్కబోయే ముందు ఆయనకు పుష్పగ్రాహిల అల్బమ్‌ను శ్రీమతి సిరిమావో బహూకరించారు. అంతకుపూర్వం ప్రధాని నెహ్రూకు ఆమె వెండి టీ సెట్టును బహూకరించారు.

శ్రీ నెహ్రూతోపాటు శ్రీమతి ఇందిరా కూడా వున్నారు.

మద్రాసు నుంచి ఢిల్లీ పయనం

మద్రాసు, అక్టోబర్ 16—ప్రధాని నెహ్రూ సింహళం నుంచి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయం వద్ద ఆయనకు గవర్నర్ శ్రీ విష్ణురామ్‌మేథి, ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, కేంద్రమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి, చీఫ్ జస్టిస్ ఎస్. రామచంద్ర అయ్యర్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఇక్కడ 45 నిమిషాలపాటు వున్నపిదప శ్రీ నెహ్రూ విమానంలో ఢిల్లీ వెళ్ళిపోయారు. ఈ విమానంలో కేంద్రమంత్రి శ్రీ కృష్ణమాచారి కూడా వున్నారు.

విమాశ్రయం వద్ద శ్రీ నెహ్రూ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తన సింహళం పర్యటన చాలా ఆహ్లాదకరంగా వున్నదని, అక్కడి ప్రజలకు, ప్రభుత్వానికి ఇండియా పట్ల ఎంతటి ప్రేమాదరాలు కలవో ఈ పర్యటన మరొకసారి నిరూపించిందని అన్నారు.

మద్రాసు రాష్ట్ర మాజీ సైనికుల సంఘం ప్రధాని నెహ్రూకు ఒక మెమొరాండం సమర్పిస్తూ, చైనా దురాక్రమణ జరిపిన హిమాలయాలలోగాని, పాకిస్తాన్ దాడి జరిపిన పశ్చిమాన గల త్రివర సరిహద్దులలోగాని పనిచేయడానికి తాము సిద్ధంగా వున్నామని స్పష్టం చేశారు.

ఈ సంఘంలో మొత్తం మూడు లక్షల మంది సభ్యులు కలరు.

ఎమెన్ సంక్షోభం:

షహారా పట్టణం విప్లవ సేనలచే ఆక్రమణ-సానా రేడియో ప్రకటన

ఏడెన్, అక్టోబర్ 16—

ఎమెన్ రిపబ్లికన్ సేనలు దేశానికి ఉత్తరానగల షహారాను ఆక్రమించుకుని అప్రతిహతంగా పురోగమిస్తున్నవని నిన్న రాత్రి సానా రేడియో ప్రకటించింది.

సానా విప్లవకారుల రాజధానీనగరం. ఉత్తర ఎమెన్‌లోని సాదం పట్టణంలోని ప్రజలు విప్లవ సేనలకు అఖండ స్వాగతమిచ్చారని సానాలోని విప్లవ ప్రభుత్వానికి వార్తచేరింది.

దక్షిణాన వున్న అస్సాఫ్ కొండజాతివారు విప్లవ ప్రభుత్వాన్ని ఎదిరిస్తున్నట్టు వార్తలు వచ్చినవి.

ఆధునిక ఆయుధాలతో విప్లవసేన నిర్మాణం

అధునికమైన ఆయుధాలతో సైన్యాన్ని నిర్మించాలని ఎమెన్ విప్లవ సమితి నిర్ణయించినట్టు కయిరో రేడియో ప్రకటించింది.

దురాక్రమణను ప్రతిఘటించి, రాజరికం ప్రభుత్వానికి చెందిన కిరాయి సేనలను తరిమివేసిన అధికారులకు జీతాన్ని రెట్టింపు చేయాలని ఎమెన్ విప్లవ సమితి నిర్ణయించింది.

ఎమెన్‌రాజు మహమ్మద్

సౌదీ అరేబియాలో వున్నట్లు మధ్యప్రాచ్య వార్తా సంస్థ ప్రకటన

కయిరో, అక్టోబర్ 15—ఎమెన్ విప్లవ ప్రభుత్వాన్ని అరబ్ రిపబ్లిక్ పూర్తిగా బలపరుస్తుందని తాము హామీ ఇచ్చామని ఎమెన్‌లో వర్యటించివచ్చిన అరబ్ రిపబ్లిక్ అధ్యక్ష సమితి సభ్యుడు శ్రీ అన్వార్ సదత్ నేడిక్కడ చెప్పారు.

[illegible] సమితిలోని [illegible] కూడా ఎమెన్‌లో వర్యటించి వచ్చారు.

ప్రధాని సలాల్, ఉపప్రధాని అబ్దుల్ రెహమాన్ మధ్య ఏర్పడిన విభేదాలను తొలగించడానికే అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి వర్గం ఎమెన్ సందర్శించిందని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

ఎమెన్ విప్లవంలో తంపటబ్దారనుకొన్న ఇమాం మహమ్మద్ అల్మాహిష్ అనే గ్రామంలో కొండజాతి మిత్రుల మధ్య తలదాచుకొంటున్నట్టు తెలియవచ్చినదని కయిరో పత్రిక అల్‌అహ్రామ్ ప్రకటించింది.

అయితే ఇమాం మహమ్మద్ సౌదీ అరేబియాలో వున్నారని కాలదెబ్బ తిన్నందువల్ల దద్రూం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని మధ్యప్రాచ్య వార్త సంస్థ ప్రకటించింది.

వంచాయతీరాజ్య సంస్థల నిర్వహణ గురించి విచారణ జరిపే నిమిత్తం తొమ్మిది మంది సభ్యులతో ఒక కమిటిని మైసూరు ప్రభుత్వం నియమించినట్టు బెంగుళూరు వార్త.

ఇమామ్ మహమ్మద్

ఎమెన్‌లోనే ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొన్నారట

లండన్, అక్టోబర్ 15— ఎమెన్ రాజు మహమ్మద్ ఎమెన్ భూభాగంలోనే ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొన్నారని అమ్మాన్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

ఎమెన్ భూభాగంలోని తన ప్రధాన కార్యాలయంనుంచి ఇమామ్ మహమ్మద్ పంపిన మొదటి తంతి రాజు హుసన్‌కు అందినదని కూడా ఆ రేడియో తెలిపింది.

కామన్ మార్కెట్టులో బ్రిటన్ చేరిక సమస్య

త్వరలో ఎడ్వర్డ్ హీత్‌తో ఫ్రెంచి మంత్రి చర్చలు

పారిస్, అక్టోబరు 16 — కామన్ మార్కెట్టులో బ్రిటన్ చేరిక విషయమై సంప్రదింపులు జరుపుతున్న శ్రీ ఎడ్వర్డ్ హీత్ ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ కావేమార్వెల్లీతో వచ్చే గురువారం సంభాషణలు జరుపగలరని, ఇక్కడి అధికారవర్గాలు వెల్లడించాయి. బ్రిటన్ కామన్ మార్కెట్టులో చేరిక విషయమై బ్రస్సెల్స్‌తో మార్వెల్లీ సంభాషణలు ప్రారంభించేముందు ఈ నెల ఏడవ తేదీన హీత్‌తో సమావేశం జరుపవలసి వున్నది. [illegible] ఇండియా వ్యవహారం [illegible] ఆయన న్యూయార్క్ వెళ్ళవలసి వున్నందున తన సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ అక్టోబర్ 14 వ తేదీ రాత్రి చిదంబరం నగరలో మాట్లాడుతూ సాంకేతిక విద్య విషయంలో శ్రీలంక ఇతోధిక అవకాశాలను కల్పించాలని సూచించారు.

కాంగో-కటాంగా యుద్ధ విరమణ ఒప్పందం

సంతకాలకు తుదిక్షణంలో విఘాతం

ఎలిజబెత్‌విల్, అక్టోబర్ 15—కాంగో-కటాంగా యుద్ధవిరమణ ఒప్పందంపై జరుగవలసిన సంతకాలు నేడు తుదిక్షణంలో నిలిచిపోయినవి.

కాంగో కేంద్రప్రభుత్వం అధ్యక్షుడు జోసఫ్ కసవుబూకు కట్టుబడి వుండగలమని కటాంగా అధికారులచే ప్రమాణం చేయించాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ప్రతిఘటించింది

అయితే కటాంగా రక్షణమంత్రి చివరి క్షణంలో ఒప్పందంపై సంతకం చేయలేదు

బొంబాకో ఉత్తర్వు

లియోపాల్డ్‌విల్, అక్టోబర్ 15— గత వారంలో స్టాన్లీవిల్‌లో కాంగో అధికారులు స్వాధీనం చేసుకొన్న ఉగాండా విమానాన్ని, దాని చోదకుని విడుదల చేయవలసిందిగా కాంగో విదేశాంగమంత్రి బాంబాకో ఉత్తర్వులు జారీచేశారు.

"పొరపాటు"వల్ల ఆ విమానాన్ని కాంగో అధికారులు స్వాధీనపరచుకొన్నారని బొంబాకో మొన్న పత్రికా విలేకరులకు చెప్పారు. వారితో మొట్టమొదట ప్రధాని సర్లీయ లుమంబా సతీమణి కోసం ఆ విమానాన్ని ఉగాండా పీపుల్స్ కాంగ్రెసు కాంగోకు పంపినదని. అయితే దానికి కాంగో భూభాగంపై ఎగరడానికి అనుమతి లేదని ఆయన వివరించారు.

ఇరాక్ పెట్రోలు శాఖ మంత్రి

ఢిల్లీలో మంత్రి శ్రీ మాలవీయాతో చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 — ఇరాక్ ప్రభుత్వం పెట్రోల్ శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ సాలమన్ కేంద్ర పెట్రోల్ గనులశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయతో నేడిక్కడ సమావేశం జరిపారు.

శ్రీ సాలమన్ నిన్న ఇక్కడకు వచ్చారు. ఆయన మనదేశంలో ఏడురోజులు వుంటారు [illegible] సాలమన్ ఢిల్లీలోని ఇరాక్ రాయబారి శ్రీ నూరి జమాల్‌తో కలిసి, కేంద్ర గనులు, ఇంధనాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కె ఆర్. దామ్లే, మంత్రిత్వశాఖలోని ఉన్నతోద్యోగులతోను చర్చలు జరిపారు.

రెండుదేశాలతోను, పెట్రోలు పరిశోధనలకు సంబంధించిన సమాచారాన్ని గురించి ఉభయులు పరస్పరం తెలియజేసుకున్నట్టు తెలియవచ్చింది.

క్యూబా పడవపై అమెరికా కాల్పులు

ఇద్దరి మరణం

హవానా, అక్టోబర్ 16—వినోదార్థం విహరిస్తున్న క్యూబా పడవపై అమెరికాకు చెందిన మోటారు పడవ కాల్పులు జరపగా, క్యూబా పడవలోనున్న నలుగురిలోను ఇద్దరు మరణించినట్టు. ఇక్కడి సైనికమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఉత్తర అమెరికా సామ్రాజ్యవాదులు తమపై దురాక్రమణ చర్యలు కొనసాగిస్తున్నందుకు, క్యూబా సైనిక మంత్రిత్వశాఖ ఇప్పటి వరకు 182 నిరసన పత్రాలను పంపింది. మొన్నజరిగిన కాల్పుల సంఘటనపై కూడ మరొక నిరసన లేఖను అమెరికాకు పంపింది.

మలయా, పాకిస్తాన్‌ల వాణిజ్యాభివృద్ధి

అయూబ్‌తో మలయా ప్రధాని చర్చలు

రావల్పిండి, అక్టోబరు 16— మలయా [illegible] అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో మన్నుఇక్కడ రెండుగంటలసేపు చర్చలు జరిపారు.

రెండు దేశాలమధ్య వాణిజ్యాన్ని పెంపొందించుకొనే అవకాశాలపై ఉభయులు ఒక అంగీకారానికి వచ్చినట్టు తెలియవచ్చింది.

ఈ చర్చలలో పాల్గొన్న పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. దిలావి. పత్రికల వారితో మాట్లాడుతూ, వాణిజ్యంలోనే గాక, ఇతర రంగాలలోకూడ సన్నిహిత సంబంధాలను ఏర్పాటు చేసుకొనాలని ఉభయులు అంగీకరించారని చెప్పారు.

రెండు దేశాల మధ్య వ్యాపారం గత అయిదేళ్ళుగా గణనీయమైన అభివృద్ధిని సాధించినదట

ముస్లిందేశాల కామన్వెల్త్ రాజకీయ కూటం కాదట

మలయా ప్రధాని టుంకు అబ్దుల్‌రహమాన్ మొన్న పెషావర్‌లో పత్రికల వారితో మాట్లాడుతూ తాను ప్రతిపాదించిన ముస్లిం దేశాల కామన్వెల్త్ రాజకీయ కూటం కాదని, ప్రపంచంలో ఇప్పుడున్న ఏ అంతర్జాతీయ సంస్థకు వ్యతిరేకమైనది కాదని అన్నారు.

ఆస్పంధాస్త్రీ ఆర్థిక, పరిశ్రమల మంత్రులు ఈ నెల 16 వ తేదీన కేంద్ర పిటిపారుదల శాఖామంత్రి హసీబ్ అహమ్మద్ ఇబ్రహీంను ఢిల్లీలో కలుసుకొని అస్సాంలో వరదల నివారణకై, బ్రహ్మపుత్రానది లోతుచేసే ఒక పథకంపై చర్చలు జరిపినట్టు న్యూఢిల్లీ వార్త.

నెహ్రూ సింహళం నుంచి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయం వద్ద ఆయనకు గవర్నర్ శ్రీ విష్ణురామ్‌మేథి, ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, కేంద్రమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి, చీఫ్ జస్టిస్ ఎస్. రామచంద్ర అయ్యర్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఇక్కడ 45 నిమిషాలపాటు వున్నపిదప శ్రీ నెహ్రూ విమానంలో ఢిల్లీ వెళ్ళిపోయారు. ఈ విమానంలో కేంద్రమంత్రి శ్రీ కృష్ణమాచారి కూడా వున్నారు.

విమాశ్రయం వద్ద శ్రీ నెహ్రూ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తన సింహళం పర్యటన చాలా ఆహ్లాదకరంగా వున్నదని, అక్కడి ప్రజలకు, ప్రభుత్వానికి ఇండియా పట్ల ఎంతటి ప్రేమాదరాలు కలవో ఈ పర్యటన మరొకసారి నిరూపించిందని అన్నారు.

మద్రాసు రాష్ట్ర మాజీ సైనికుల సంఘం ప్రధాని నెహ్రూకు ఒక మెమొరాండం సమర్పిస్తూ, చైనా దురాక్రమణ జరిపిన హిమాలయాలలోగాని, పాకిస్తాన్ దాడి జరిపిన పశ్చిమాన గల త్రివర సరిహద్దులలోగాని పనిచేయడానికి తాము సిద్ధంగా వున్నామని స్పష్టం చేశారు.

ఈ సంఘంలో మొత్తం మూడు లక్షల మంది సభ్యులు కలరు.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది
Camel

'అనాసిన్'
అందరి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1. అనాసిన్ నొప్పిని అతి సేగముగా నివారించును.
అనాసిన్, వైద్యుని సురక్షితమైన పొడర విద్యయనుసరించి శాస్త్రీయంగా కూర్చబడిన అందరి బాగుగు మందులతో, తల నొప్పి, జలుబుడు, జ్వరము, పల్లు నొప్పి, ఒళ్ళు నొప్పులను అతి వేగముగాను, పూర్తిగాను, నివారించును.
2. అనాసిన్ పరమాణ

"విజ్ఞానశాస్త్రం నేడు అత్యవసరం"

లేకపోతే అభివృద్ధిని సాధించడం సాధ్యం కాదని కొలంబో సభలో శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

కొలంబో, అక్టోబర్ 15—

ఆధునిక ప్రపంచం శాస్త్రీయ విజ్ఞానం ఆధారంగా పురోగతి చెందుతున్నదని మానవజాతి మనుగడకు అది అత్యవసరమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

శాస్త్రీయ విజ్ఞానం పురోగతికి సంబంధించిన సింహళ సంఘం సమావేశంలో "దేశాల అభివృద్ధిలో సైన్సు పాత్ర" అన్న అంశంపై శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, శాస్త్రవేత్తలు నిరూపింతబడిన విషయాన్ని ఆమోదించే మనస్తత్వాన్ని అలవరచుకొనాలని చెప్పారు.

కొన్ని దేశాలు దరిద్రస్థితిలోను, మరికొన్ని దేశాలు దారిద్ర్యస్థితిలోను ఎంతోకాలం కొనసాగలేవని అందువల్ల మానవాళి మనుగడకు శాస్త్రీయ విజ్ఞానం అత్యవసరమని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

మనం కష్టించి పనిచేయడానికి సంపిద్దమైన వక్షంలో సైన్సు మనం కోరిన వాటిని ఉత్పత్తి చేస్తుందని, కష్టించి పని చేయనిదే మనమేమీ సాధింతలేమని ఆయన చెప్పారు.

ఒక దేశం పురోగతి అది పనిచేసిన తీరుపై ఆధారపడి వుంటుందన్న విషయాన్ని విస్మరింతగూడదని ఆయన అన్నారు.

అయితే విజ్ఞానశాస్త్రం మానవుని ఆధ్యాత్మిక సమస్యలను పరిష్కరించలేదని అందువల్ల విజ్ఞాన శాస్త్రానికితోడు ఆధ్యాత్మిక చింతనకూడా అవసరమని ఆయన చెప్పారు

ఈ సందర్భంలో ఆచార్య వినోబాభావేను పేర్కొంటూ మతం, రాజకీయాలు పాతబడిపోయిన విషయాలని. అందువల్ల ప్రస్తుతం విజ్ఞానశాస్త్రం ఆధ్యాత్మిక చింతన అవసరమని శ్రీ భావే చెప్పారని ప్రధాని నెహ్రూ అన్నారు.

విజ్ఞానశాస్త్రం లేనిదే సమాజానికి భవిష్యత్తు లేదని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

శాస్త్రీయ విజ్ఞానం సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి దారి తీసినదని, దానివల్ల ఉత్పత్తి పెరుగుదల కారణంగా మానవ జీవితంలో అనేక పరిణామాలు ఏర్పడుతున్నవని ఆయన అన్నారు.

ప్రతి వ్యక్తి మంచి జీవితాన్ని గడపడానికి అనువైన సమాజాన్ని నిర్మించు కొనాలని [illegible] విజ్ఞానశాస్త్రం తోడ్పడగలదని ఆయన చెప్పారు.

విజ్ఞాన శాస్త్రంవల్ల కొన్ని సత్ఫలితాలు కలగడమే కాకుండా మానవాళి మనుగడకు ప్రమాదమైన అణ్వస్త్రాలు, బాంబులు ఉత్పత్తికూడా జరిగినదని ఆయన అన్నారు.

మైసూరు యూనివర్సిటీ వైస్‌చాన్సలర్

శ్రీ పి. వి. రాజమన్నార్ నియామకం?

మైసూరు, అక్టోబర్ 15— మైసూరు యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌గా రాష్ట్రోత్తరుని నియామకం జరగవచ్చునని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో మద్రాసు హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్ పేరు వినవస్తున్నది.

గత వదవ తేదీన వైస్‌చాన్సలర్‌గా వున్న ప్రొఫెసర్ విక్రం వదవీకాల పరిమితి ముగిసింది. విద్యాశాఖ కార్యదర్శి తాత్కాలికంగా ఈపదవిని నిర్వహిస్తున్నారు

చైనాతో నేపాల్ రక్షణ ఒప్పందం కుదుర్చుకొనాలట!

బట్మండూ పత్రిక వింతసూచన

ఖట్మండూ, అక్టోబర్ 15—దక్షిణవైపు నుంచి వచ్చే బెదరింపులను ఎదుర్కొనే ఉద్దేశంతో నేపాల్, చైనాల మధ్య రక్షణకు, దుర్రాక్రమణ తొలగింపు సంబంధించినా ఒప్పందం జరగాలని గత కొంతవారాలుగా ఇండియాపై విందారోపణలు చేస్తున్న ఒక ప్రముఖ ఖట్మండూ వార్తాపత్రిక నేడు సూచించింది.

కొంతమంది పలుకుబడిగల వర్గాల సమర్థన పొందుతున్నదని భావింతబడుతున్న ఈ పత్రిక నేపాల్ చైనాల మధ్య వీలయినంత త్వరలో ఒప్పందంజరగాలని సూచిస్తూ ఏడు అంశాలుగల ఒక ఛార్టర్‌ను ప్రచురించింది.

నేపాల్ - టిబెట్ సరిహద్దు పొడవునా వున్న గస్తీ కేంద్రాలనుంచి భారతీయ శక్తులను సత్వరమే ఉపసంహరించాలని, నేపాల్‌లోని భారతీయ సైనిక సలహావర్గాన్ని సత్వరమే పంపించివేయాలని నేపాల్‌లోని భారతీయ వాణిజ్య కేంద్రాలను మూసివేయాలని, చైనాతో ఒప్పందం కుదుర్చుకొనే విషయం పెకింగ్‌కు ఒక ప్రతినిధివర్గాన్ని వెంటనే పంపాలని ఆ పత్రిక తన ఛార్టర్‌లో పేర్కొన్నది.

ఖట్మండూ, ధాకాల మధ్య వైమానిక సంబంధాలను ఏర్పాటు చేయాలని నేపాల్ ప్రాక్పశ్చిమ రహదారిలో వితుర్పు భాగాన్ని నిర్మించాలని కూడా ఈ పత్రిక సూచించింది.

"శాంతి పరిరక్షణ నేటి ప్రధాన సమస్య"

బెంగుళూరు పౌరసన్మాన సభలో రుమేనియా అధ్యక్షుని ఉద్ఘాటన

బెంగుళూరు, అక్టోబర్ 15—

శాంతి పరిరక్షణ నేటి ప్రధాన సమస్య అని రుమేనియా ప్రెసిడెంట్ శ్రీ జి. జి. డెజ్ నేడిక్కడ అన్నారు.

బెంగుళూరు కార్పొరేషన్‌వారు ఏర్పాటు చేసిన పౌర సన్మానసభలో శ్రీ డెజ్ ప్రసంగిస్తూ రుమేనియా శాంతియుత విదేశాంగ విధానం రీత్యా దేశ నాయకులు విబేధాలను సంప్రతింపులద్వారా పరిష్కరించుకొనే విషయంలో విజ్ఞతను, సహనాన్ని చూపాలని చెప్పారు.

సంప్రతింపుల ద్వారానే దేశాల మధ్య వివాదాలను పరిష్కరించుకొనాలని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

సాధారణ, సంపూర్ణ నిరాయుధీకరణ, అణ్వస్త్రాల ఉత్పత్తి, అణ్వస్త్ర పరీక్షల నిషేధం మొదలైన వాటి విషయంలో ఐక్యరాజ్యసమితిలో సోవియెట్ యూనియన్ చేసిన ప్రతిపాదనలను రుమేనియా బలపరుస్తున్నదని ఆయన చెప్పారు.

జెనీవా నిరాయుధీకరణ మహాసభలో ఇండియాతో సహా అలీన రాజ్యాలు చేసిన ప్రతిపాదనలు అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం కుదుర్చుకొనడానికి తీవ్రమైన ప్రాతిపదికని తాము అభిప్రాయ పడుతున్నామని ఆయన అన్నారు

ఇండియా రుమేనియాల మధ్య గత కొలది సంవత్సరాలుగా సహకారం పెంపొందుతున్నదని, ఉభయదేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకొనడానికి ఇంకా రాలా అవకాశాలు వున్నాయని ఆయన చెప్పారు.

తమ దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించామని, అన్ని స్థాయిలలోను ఉచితంగా విద్యాబోధన జరుగుతున్నదని ఆయన వివరించారు.

బెంగుళూరు మేయర్ శ్రీ వి. ఎస్. కృష్ణ అయ్యర్ రుమేనియన్ నాయకులకు చందనపు వస్తువులను బహూకరించారు.

ఎనిమిది చైనా గ్రంథాల నిషేధం

భారత ప్రభుత్వం ఉత్తరువు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15— ఇండియా భౌగోళిక సమగ్రతను ప్రశ్నించేదిగా వున్న ఎనిమిది చైనా పుస్తకాలను, ఒక కరపత్రాన్ని, ఒక ప్రవంత పటాన్ని విక్రయిస్తూ భారత ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసినది. ప్రవంత పటాన్ని చికాగోలోని ఎ. జె. విస్ట్రాస్ కంపెనీవారు ప్రచురించారు.

క్రిమినల్ లా సవరణ చట్టం క్రింద నాలుగవ అంశంక్రింద ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా తెలియజేయడం జరిగింది.

ఈ పుస్తకాలు, దేశపటాల కాపీలు, అనువాదాలు మొదలైనవాటిని ప్రభుత్వానికి స్వాధీనపరచాలని ఉత్తరువులలోవుంది.

రష్యాచే కొత్తరకం రాకెట్ల ప్రయోగం

నేటినుంచి ప్రారంభం

మాస్కో, అక్టోబర్ 15 — కాస్మిక్ లక్ష్యాల సాధనకోసం రష్యా పెక్కు అంచెలుగల కొత్తరకపు రాకెట్లను పసిఫిక్‌లోని రెండు ప్రాంతాలలో ప్రయోగించనున్నదని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ ప్రయోగాలు రేపటినుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని కూడా వార్తాసంస్థ తెలియజేసింది.

బాలానందంలో బాల వికాస్ తరగతులు

బాలానంద సంఘం ఆధ్వర్యాన విజయదశమి నాడు "బాలవికాస్" తరగతుల ప్రారంభోత్సవం జరిగింది.

పద్మశ్రీ మాడపాటి హనుమంతరావు విజ్ఞాన తరగతులను ప్రారంభిస్తూ, ఆంధ్ర బాలానంద సంఘం బాలలకు చేస్తున్న సేవను కొనియాడారు. ఇటువంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వ సహకారం వుండాలని ఆయన చెప్పారు.

శ్రీమతి యం. పేరిందేవి సభికులను ఆహ్వానిస్తూ బాలవికాస్ తరగతులలో మూడు నుంచి ఆరుసంవత్సరాల లోపు బాల బాలికలకు అభినయ గేయాలు, ఆటలు, పాటలు, కథలు, నాటక కథలు నాటికలు, చిత్రలేఖనం, అక్షరజ్ఞానం, మొదలైన విషయాలు నేర్పబడునని చెప్పారు. అంతేకాక మూడు రోజులు నృత్య, సంగీత తరగతులుకూడా నిర్వహింత బడుతున్నవని ఆమె చెప్పారు. శని ఆది వారాలలో పిల్లల గ్రంథాలయం, పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, ఇబ్బో ఆడుకునే రకరకాల ఆటలు వుంటవని ఆమె చెప్పారు.

రేడియో అక్కయ్య అన్నయ్యల అనీస్సులతో నడవబడు ఈ బాల వికాస తరగతులు ప్రతిదినం 10-30 గంటలనుంచి మధ్యాహ్నం మూడుగంటల వరకు జరుపబడునని కార్యదర్శి తెలియజేశారు.

నేపాల్ వ్యతిరేక చర్యలు

ఇండియా స్థావరం కావడానికి అంగీకరించబోమని

శ్రీ నెహ్రూ వివరణ

కొలంబో, అక్టోబర్ 15—ఇండియా - నేపాల్ సంబంధాలకు సంబంధించిన ప్రశ్నలకు తాను సమాధాన మీయజాలనని, దీనికి కారణం ఆ ప్రశ్నలు, సమాధానాలు వివాదం ఉత్పన్నం అవడానికి కారణభూతం కావచ్చునని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విలేకరులతో అన్నారు.

నేపాల్‌లోని పరిస్థితి గురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ అక్కడి అంతరంగిక పరిస్థితి నేపాల్ ప్రభుత్వానికి సంబంధించిన విషయమని ఇండియాకు ఏమీ ప్రమేయంలేదని అన్నారు.

అయితే రాజు మహేంద్ర ఆయన సలహాదారులు ఇండియా తమ వ్యవహారాలలో జోక్యం చేసుకొంటున్నట్టు ఆరోపణలు చేస్తున్నారని ఆయన చెప్పారు.

నేపాల్‌లో విచ్ఛిన్నకర కార్యకలాపాలను నిర్వహించేవారికి ఇండియాను స్థావరం కానీయమని, ఇండియానుంచి ఆయుధాలను పంపడానికి కూడా తాము అనుమతింపమని భారత ప్రభుత్వం రాజు మహేంద్రకు హామీ యిచ్చినదని ఆయన అన్నారు.

వేయిమైళ్ళ పొడవుగల సరిహద్దులో రహస్యంగా జరుగుతున్న దానిని అరికట్టడం దుస్సాధ్యమని, అయితే ఇండియానుంచి ఆయుధాలు మొఖలైనవి ఏవీ ఇంతవరకు నేపాల్‌లోనికి సరఫరా కాలేదని ఆయన చెప్పారు.

నేపాల్ విదేశాంగ మంత్రుల మార్పిడిని గురించి మాట్లాడుతూ ఇండియాపట్ల సానుకూలతలేని వ్యక్తి కొత్త విదేశాంగ మంత్రిగా వచ్చి తీవ్రమైన నిందారోపణలను చేయడం ప్రారంభించాడని ప్రధాని నెహ్రూ అన్నారు.

రాజు మహేంద్రచేసిన కొన్ని ప్రకటనలు తమకే ఆశ్చర్యాన్ని కలిగించినవని, అయితే ఆయన తప్పకుండా దురభిప్రాయ పడినాడని శ్రీ నెహ్రూ చెప్పారు.

నేపాల్‌కు ఆర్థికంగా సహాయంచేసే విషయంలో ఇకముందుకూడా తమ విధానం మారబోదని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్ ఆయుర్వేద కళాశాల

విద్యార్థులు ఆందోళన విస్తరించాలని ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబర్ 16—ఇక్కడి ప్రభుత్వ కళాశాలలో సమ్మె చేస్తున్న విద్యార్థులు తమ ఆందోళనను విరమించి, సమ్మెను ఆపుజేసేవని పక్షంలో, వారి పేర్లను హాజరుపట్టీనుంచి తొలగించివేయగలమని రాష్ట్ర ప్రభుత్వం మొన్న హెచ్చరించింది.

వెయ్యివదాలుగల ప్రకటనను ప్రభుత్వం మొన్న ఇక్కడ విడుదలచేసింది. ఆ ప్రకటనలో ఇలా వివరింతబడింది.

"ఇప్పటి శుద్ధయుర్వేదం కోర్సులు ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధం చేయాలని, కళాశాలలో కోర్సు పూర్తిచేసిన వీరవప్రభుత్వ సర్వీసులో ఉద్యోగావకాశాలు కలుగజేయాలని, ఇలా కానిపక్షంలో ఇప్పటి శుద్ధాయుర్వేదం కోర్సును సవరించి, జి. సి. ఐ. ఎమ్. సర్టిఫికెట్‌ను పొందగల సమగ్రమైన కోర్సుగా రూపొందించాలని విద్యార్థి ప్రతినిధులు కోరారు.

"కాని ఈ అభ్యర్థన ఈ దశలో సమంజసమైనదని ప్రభుత్వం భావించడం లేదు.

"ఈ సమస్యపై ప్రభుత్వం ఏదో ఒకటి నిర్ణయించే వరకు, ఇప్పుడు ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో అనుసరించబడుతున్న కోర్సును, నిలబడను సమూలంగా మార్చడం భావ్యంకాదని కూడ ప్రభుత్వం భావిస్తున్నది.

ప్రదేశ్ పట్టణ కాంగ్రెసు అధ్యక్ష,కార్యదర్శుల సభ

కర్నూలు, అక్టోబర్ 16—ఆంధ్రప్రదేశ్ పట్టణ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల మహాసభ కర్నూలులో జరుపడానికి ప్రయత్నిస్తున్నట్టు శ్రీ పాలాది రామయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇంకా తేదీ నిర్ణయం కాలేదని, మహాసభను ప్రారంభించడానికి ఇతరనాయకులను ఆహ్వానించడానికి మహాసభ ఆహ్వాన సంఘం ఏర్పడిన తర్వాత నిర్ణయాలు జరగగలవని కూడా ఆయన పెర్కొంటారు.

హిందీ ప్రవేశిక పరీక్షా ఫలితాలు

మద్రాసు, అక్టోబర్ 15—1962 ఆగస్టులో జరిగిన ప్రవేశిక పరీక్షలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని దక్షిణభారత హిందీ ప్రచార సభవారు ప్రకటిస్తున్నారు:—

ఫస్ట్‌క్లాస్

5573 6311 6417 6478 6588 7456 7594 9899 10449 10731

సెకండ్‌క్లాస్

4882 83 85 87 89 to 91 95 97

4900 03 05 07 09 10 14 18 to 21 32 33 35 38 39 41 44 45 50 53 55 57 to 60 65 66 69 78 81 82 86 88 93

5007 08 12 13 21 23 24 28 31 32 35 41 to 43 49 52 53 57 58 62 65 67 77 83 to 85 87 92 95 97 98

5107 09 to 11 14 15 18 19 22 23 24 29 32 34 to 36 43 44 46 47 50 53 to 55 57 62 to 65 69 70 73 to 75 78 80 to 82 85 to 90 95

5200 to 04 06 11 12 18 22 to 25 27 28 33 38 41 42 46 52 53 59 to 61 68 70 72 73 76 78 to 80 83 to 86 89 93 95 96 99

5301 02 06 to 10 12 to 16 20 29 34 to 37 39 43 46 50 51 54 56 59 60 62 63 65 66 67 76 82 to 86 89 90 91 93 99

5400 03 04 06 10 11 18 23 25 26 27 34 36 to 40 45 51 52 53 55 56 58 60 61 62 64 to 67 69 70 72 to 75 82 92 93

5507 09 13 15 to 18 22 23 25 27 28 39 41 44 45 46 49 51 52 53 55 56 57 59 to 62 66 to 70 75 76 78 81 82 86 91 92 94

5600 04 10 11 13 15 21 22 25 28 to 31 33 36 38 39 40 44 45 46 48 55 to 58 63 64 65 67 76 to 79 81 91

5702 05 07 08 11 12 14 15 19 22 25 27 to 29 33 38 41 43 49 53 55 59 to 61 64 to 66 68 70 74 to 76 80 to 83 88 90 91 94 to 99

5800 to 02 04 to 10 12 to 16 18 20 22 to 33 37 to 40 42 48 50 to 53 55 56 58 to 62 65 67 68 75 76 78 80 to 82 84 86 to 91 93 to 95 97 to 99

5900 02 04 to 07 10 to 12 16 19 to 22 24 26 to 28 34 38 to 40 44 to 50 52 to 57 65 71 72 77 79 81 84 85 90 92 to 94 99

6000 to 02 05 07 08 15 to 24 26 27 31 to 35 38 39 41 42 47 49 51 52 56 to 59 61 to 66 69 to 71 73 to 80 83 84 88 90 94 97 98

6100 to 03 06 08 09 10 12 to 16 70 to 24 27 to 34 36 37 39 44 46 55 56 65 66 68 81 82 83 87 88 90 91 95 96

6202 to 18 20 23 24 30 32 33 37 39 40 43 to 48 50 53 57 58 61 62 63 66 67 70 72 to 78 80 81 82 83 85 86 87 89 to 96

6302 05 06 09 10 12 14 19 20 23 to 27 29 31 32 33 36 38 40 41 47 to 51 53 55 to 58 60 62 63 67 68 73 74 76 77 78 80 81 83 84 89 90 92 to 95 97 98

6403 05 to 10 18 19 21 22 25 28 31 to 34 36 to 42 45 49 56 57 58 65 66 67 70 72 74 to 77 79 81 to 84 87 89. to 96 98 99

6500 to 03 05 07 to 14 17 to 26 28 29 32 33 38 40 to 42 44 to 46 48 83 85 87 89 to 94 96 99

6600 04 05 08 10 12 19 22 24 28 34 35 37 to 39 41 to 48 50 54 55 57 60 62 63 70 74 78 to 81 85 86 90 95

6701 07 11 13 14 17 21 to 23 26 68 29 31 to 33 44 47 48 50 52 53 57 61 96 98 64 to 66 69 to 72 74 77 78 81 83 86 89 90 92 97 98 to 71 73 75 76 77 80 82 88 91

6805 08 09 16 20 21 23 24 26 42 28 35 38 39 41 to 46 48 to 50 52 54 55 57 to 62 67 68 72 80 81 84 85 93 94 96 97 45 46 48 51 52 53 55 56 58 64 69 70 72 73 74 77 81 82 84 87 91 92 94 96

6900 03 05 08 to 14 16 to 18 20 25 27 to 29 32 35 to 39 42 to 44 47 49 to 51 55 57 59 to 61 67 72 77 to 79 82 to 86 88 89 91 92 94 98 99

7000 06 08 10 11 13 14 17 21 27 to 31 33 to 35 38 40 43 to 48 53 to 55 58 to 60 62 66 to 69 73 to 77 83 85 86 88 to 91 94 97 99

7100 03 to 05 08 10 12 14 15 18 19 22 to 25 27 30 to 32 34 41 to 43 46 to 48 51 to 60 63 64 67 69 71 74 75 79 81 to 84 86 87 89 92 95 97 98

7201 02 07 08 10 to 14 16 to 19 24 26 27 34 36 37 42 46 47 50 to 53 55 56 59 61 63 64 66 72 to 85 88 to 91 93 95 97 98

7300 01 03 to 06 08 to 11 13 16 19 20 23 24 27 30 34 35 38 41 45 49 52 53 58 61 62 66 to 68 71 72 74 to 80 84 90 91 93 95 97

7400 01 03 to 07 17 18 21 23 to 25 30 35 to 37 39 42 44 48 49 51 to 54 59 60 63 to 71 73 to 80 85 to 87 90 to 92 95 97 98

7500 01 03 05 07 08 10 to 12 14 to 17 19 to 23 26 to 28 30 to 37 40 to 42 45 46 49 52 53 56 57 59 60 62 to 65 67 70 71 76 78 to 80 82 83 86 to 90 95

7602 03 06 07 10 17 19 21 to 25 27 to 32 35 to 37 41 42 43 46 48 54 55 56 58 61 to 65 67 68 72 73 75 77 78 83 85 88 89 90 92 94 95 98

7700 03 to 10 13 15 to 18 23 28 30 33 to 37 39 40 45 46 47 49 50 52 53 60 61 65 67 69 73 79 to 83 87 88 93 96 99

7802 to 05 08 09 11 12 13 15 17 to 21 24 to 27 30 31 32 38 40 41 43 45 to 49 52 to 57 60 61 62 66 to 69 75 77 79 81 to 85 90 91 92 94 95 96 99

7902 to 05 08 09 10 13 16 to 19 24 25 28 29 31 39 44 45 46 52 53 57 to 62 64 65 66 73 74 75 78 79 86 94 97 99

8000 03 06 07 08 15 17 22 25 27 28 29 31 to 34 36 to 41 43 45 47 48 49 51 to 59 61 63 to 66 68 69 70 75 77 85 86 88 89 90 92 93 98 99

8100 02 to 10 12 13 14 15 21 22 23 24 29 31 32 33 34 38 42 43 44 45 48 49 50 52 to 62 66 68 69 71 72 74 75 77 79 to 95 97 99

8200 01 03 05 07 12 13 17 18 21 to 26 30 31 33 37 39 41 43 45 to 62 64 to 67 69 70 72 74 to 82 84 to 88 90 to 98

8300 to 05 10 11 14 to 17 19 to 22 27 29 30 32 to 40 42 43 49 51 to 56 58 60 to 63 67 69 70 73 to 76 78 79 81 85 to 92

8403 11 13 15 21 26 29 to 33 35 to 38 40 to 44 47 49 50 52 53 55 57 to 61 71 73 75 to 78 83 86 92 98

8500 03 06 08 10 15 18 19 22 26 27 30 to 35 37 38 40 to 45 50 51 54 to 56 64 to 67 70 72 73 75 to 78 84 86 90 91 93 98 99

8600 02 to 04 06 to 08 10 12 13 17 19 21 26 29 31 32 34 37 40 45 to 51 54 to 57 60 to 62 64 67 68 71 72 75 76 80 83 85 88 89 90 92 94 95 98 99 to 99

8700 to 02 05 11 12 16 to 22 2 to 34 37 to 46 48 49 51 53 58 5 61 66 67 69 70 72 74 to 80 82 8 87 90 91 94 97

8802 04 06 to 09 11 15 16 18 t 20 23 25 27 30 to 32 36 40 44 t 48 50 52 54 to 58 62 63 65 to 6 70 to 77 82 to 84 87 90 91 93 9 97 99

8900 02 to 04 08 11 to 28 30 t 34 36 to 47 49 to 51 53 to 59 6 64 68 69 71 to 74 76 to 78 80 1 87 89 92 95 to 98

9000 03 05 06 08 10 11 14 to 2 24 to 28 30 to 43 45 46 48 50 5 to 63 65 66 69 to 91 93 to 99

9100 to 05 08 to 19 21 to 37 40 41 42 44 45 47 to 56 58 to 65 67 to 77 79 to 92 99

9200 03 05 09 11 to 15 18 19 21 22 24 25 27 28 29 31 35 to 43 49 51 52 53 55 58 62 64 to 71 73 75 76 77 80 82 88 91 96 98

9301 06 to 09 11 to 16 19 20 23 24 25 27 30 31 33 34 37 38 42 45 46 48 51 52 53 55 56 58 64 69 70 72 73 74 77 81 82 84 87 91 92 94 96

9402 10 11 14 17 21 24 26 28 30 31 32 34 40 to 44 46 47 50 52 53 55 56 66 67 69 70 72 84 86 89 91 to 95 99

9500 02 to 07 09 to 16 18 19 30 31 32 34 35 37 39 40 43 46 51 52 53 55 56 57 62 65 67 to 76 to 86 88 to 99

9602 to 07 10 12 14 15 18 to 25 26 28 to 32 34 35 38 41 44 51 53 54 60 to 64 66 67 68 71 75 79 81 82 84 86 to 88 91 to 94

9701 03 to 05 09 10 11 15 16 22 23 25 27 28 30 31 34 39 40 44 to 50 54 57 58 61 63 65 to 72 75 77 79 82 84 86 88 91 95 96 98 9

9800 05 06 07 09 11 to 13 17 19 21 to 23 29 31 37 to 47 49 50 55 58 60 63 64 67 68 71 76 78 79 90 to 92 94 95

9901 02 08 10 to 12 18 20 22 26 28 33 34 44 47 to 50 52 55 62 66 68 to 71 74 76 to 81 83 87 to 91 93 95 96

10002 03 08 to 10 12 14 15 to 20 22 to 25 28 to 30 32 to 35 39 41 43 44 49 to 51 53 to 56 59 63 65 66 69 to 72 74 75 81 83 to 88 91 92 94 96 98 99

10100 to 03 06 08 09 12 15 18 20 28 29 35 36 38 39 41 49 52 58 60 62 63 66 to 68 71 74 77 81 86 88 to 92 95 to 98

10201 02 to 09 11 17 19 22 to 28 31 32 36 37 40 43 47 to 52 54 55 57 64 67 to 73 75 80 84 94 96 to 98

10300 to 02 04 05 09 10 12 to 16 18 to 20 22 26 to 29 31 33 to 37 41 44 47 48 50 51 57 59 60 65 67 71 to 74 76 to 78 82 84 90 92 95 99

10400 to 05 07 09 to 15 18 20 to 25 27 29 31 33 36 to 41 43 48 to 52 55 66 68 to 70 72 73 75 76 79 82 85 89 to 91 94 to 96 98

10503 to 05 08 09 12 13 16 to 21 to 26 28 29 32 33 49 51 54 56 60 62 to 65 67 to 69 72 75 to 80 84 to 86 88 93 95 to 99

10603 to 05 07 to 11 16 21 to 27 29 30 32 to 35 37 39 45 46 to 50 52 55 56 59 64 68 to 70 72 75 78 82 83 88 to 91 95 98

10702 04 05 09 10 14 16 18 22 23 27 to 30 32 34 37 39 42 43 47 49 51 52 53 57 58 66 67 68 70 72 76 77 78 82 84 86 87 90 94 9

10802 03 04 07 to 11 16 18 22 to 28 30 31 33 34 36 to 42 45 50 51 53 54 56 to 63 71 72 73 78 82 83 84 86 87 93 95 97 99

10900 15 to 18 20 22 24 25

రిజిస్టర్లో:

9940 10262 10819

మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులైన పూర్తి వారు:

5106 7002 7392 9239 9624

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థులు తాలను విలిపి వేశారు:

5256 5478 495 643 923 6304 480 579 737 62 7025 149 249 302 42 94 98 450 581 85 633 702 837 8 77 635 9560 721

10064 10311 15 38 10721

మాక్మిలన్‌తో రాజాజీ బృందం చర్చలు

లండన్, అక్టోబర్ 15— శ్రీ సి. రాజగోపాలాచారి నాయకత్వానగల గాంధీ శాంతి సంస్థ ప్రతినిధివర్గం నేడిక్కడ బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌ను కలుసుకొన్నది.

ప్రతినిధివర్గం శ్రీ మాక్మిలన్‌తో అణ్వస్త్ర నిరాయుధీకరణ గురించి గంటన్నరకుపైగా చర్చలు జరిపింది.

అంతకుముందు భారతీయ ప్రతినిధివర్గం లేబర్‌పార్టీ నాయకుడు శ్రీ హ్యూగెయిట్ స్కెల్‌ను కలసుకొని నిరాయుధీకరణ సమస్యల గురించి ఆయనతో చర్చించారు.

ఈశాన్య సరిహద్దులో ప్రశాంత పరిస్థితి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15— ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగానే వున్నది. అక్టోబరు పదవతేదీన చోగస్తీ కేంద్రంవద్ద చైనా దురాక్రమణదారులకు, భారతీయ సైనికులకు మధ్య తీవ్రంగా కాల్పులు జరిగిన తర్వాత తిరిగి అక్కడ ఎట్టి సంఘటనలు లేవు.

ఈ నెల 13 వ తేదీ నుంచి నేటివరకు సరిహద్దులో ఎట్టి కాల్పులు జరగలేదని విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి నేడు తెలిపారు.

సరిహద్దు పరిస్థితి: హోం మంత్రితో శ్రీ మీనన్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15—రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి సాయంకాలం ఇక్కడ హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో ఈశాన్య సరిహద్దులోని తాజా పరిస్థితి గురించి చర్చించారని తెలుస్తున్నది.

ఆసియాలో హెచ్చుగా శిశుమరణాలు

గర్భిణీ స్త్రీలకు బలవర్ధక ఆహారం లోపించడమే ముఖ్య కారణమని వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 15—

ఆసియా దేశాలలో ఎక్కువగా శిశుమరణాలు సంభవించడానికి కారణం స్త్రీలు గర్భిణీ సమయంలో బలవర్ధకాహారాన్ని తీసుకొనకపోవడమేనని హైదరాబాద్‌లో జరుగుతున్న ఆగ్నేయాసియా గోష్ఠి అభిప్రాయపడింది. [illegible]

బలవర్ధకాహారం విషయమై వారం రోజులుగా జరుగుతున్న ఈ గోష్ఠి నేటితో ముగిసింది.

ఆసియన్ రాజ్యాలలోని ప్రజలకు ఆహారం విషయంలో తగు విద్యా వంతులనుచేసినట్లయితే వారు తమకున్న వనరులలోనే మిశ్రమాహారాన్ని పొందగలరని గోష్ఠి పేర్కొన్నది.

గర్భిణీ సమయంలో స్త్రీలు పుష్టికరమైన ఆహారాన్ని తీసుకొనకపోవడంవలనే శిశుమరణాలు ఎక్కువగా సంభవిస్తున్నవని, పాలు త్రాగే శిశువు సంతృప్తికరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నదని గోష్ఠి ఆమోదించిన నివేదికలో వివరించారు.

అక్టోబర్ తొమ్మిదవ తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ప్రారంభోత్సవం చేసిన ఈ గోష్ఠిలో ఆసియా ఖండంలోని 11 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి శిశు సంక్షేమ నిధులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ గోష్ఠి కార్యక్రమాలను హైదరాబాద్ బలవర్ధకాహార పరిశోధనా కేంద్రాల డైరెక్టర్ డాక్టర్ గోపాలన్ నిర్వహించారు.

నీలయినంతవరకు కుటుంబ విద్యా ప్రమాణం పెరగాలని, పిల్లలకు పాఠశాలలోను, గృహిణికి గ్రామీణ క్లబ్‌లోనో లేక ఆరోగ్య కేంద్రాలలోను, రైతుకు విస్తరణ కేంద్రాలలోను అవకాశం చిక్కినపుడు ఆహారం విషయమై విద్యను గరపాలని గోష్ఠి తన నివేదికలో సూచించింది.

ఉపాధ్యాయులు, సమాజాభివృద్ధి కార్యకర్తలు, నర్సులు, డాక్టర్లు, సాంఘిక కార్యకర్తలు ఈ బలవర్ధకాహారవిద్యాబోధనను నిర్వహించాలని కూడా గోష్ఠి పేర్కొన్నది.

ప్రస్తుతం సెంట్రల్ రైల్వేవారు దోర్నకల్ - విజయవాడల మధ్య జంట రైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు. దానితో కొత్తగూడెం బొగ్గుగనులనుంచి వచ్చే భద్రాచలం బ్రాంచి రైలు కూడా కలుస్తుంది.

దోర్నకల్లు - విజయవాడల మధ్యనున్న 77 మైళ్ళ రైలుమార్గాన్ని నిర్మించడానికి కొన్ని లక్షల రూపాయలు ఖర్చవుతుంది. అయితే ఈ నిర్మాణాన్ని తృతీయ ప్రణాళికలోనే ముగించవలసిందని నిశ్చయించారు.

ఈ జంట రైలుమార్గంలో ఒక భాగంగా విజయవాడ నుంచి కొండపల్లి వరకు వేసిన రైలును ఇటీవలే ప్రారంభోత్సవం జరిగింది. ఈ సంవత్సరాంతానికి ఈ జంట రైలు మార్గాన్ని ఎర్రుపాలెం వరకు పొడిగించడానికి నిశ్చయించారు.

దోర్నకల్‌నుంచి ఖమ్మం వరకు జరిగే రైలుమార్గం నిర్మాణం 1963 మార్చినాటికి పూర్తి కాగలదని భావిస్తున్నారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, అక్టోబర్ 15—

ఓపెనింగ్ ...	33.40
క్లోజింగ్ ..	33.48

సింగరేణి గనులలో బొగ్

"కూచిపూడి నాట్యం ప్రాచీనమైనది"

పాలకొల్లు సన్మాన సభలో శ్రీ కోరాడ వివరణ

పాలకొల్లు, అక్టోబర్ 16—స్థానిక "లీలామహల్"లో నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు, విజయవాడ అరుణోదయ నాట్యమండలి వ్యవస్థాపకులు సంగీత నాటక అకాడమీ సభ్యులు శ్రీ సుంకర కనకారావు, స్థానిక మిత్ర బృందం అధ్యక్షులు శ్రీ యియ్యపు పాండురంగారావు గార్లకు సన్మానం జరిగింది.

సభకు శాసన సభ్యుడు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కరిమెరక రామ నరసింహులు, కలిసెట్టి రామన్న, పాకాడ తాతయ్య సన్మానితులకు స్వాగతమిచ్చి పూలమాలల వేశారు.

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కరిమెరక రామ నరసింహులు నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావుకు పండిత శాలువ, రజత నటరాజ విగ్రహంతోబాటు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ సుంకర కనకారావుకు నూతన వస్త్రాలు, సన్మానపత్రం అందజేశారు శ్రీ యియ్యపు పాండురంగారావుకు నూతన వస్త్రాలు, సన్మానపత్రం సమర్పించారు.

సన్మానితుల కృషిని, కార్యదీక్షను కొనియాడుతూ శ్రీయుతులు చోడిశెట్టిసూర్యారావు, బోళ్ళ వెంకటనుబ్బారావు, బొండాడ వెంకటరాజు గుప్త, అడబాల వీరాస్వామి రాజు, అల్లు రామలింగయ్య, కలగ శంభుప్రసాద్, చుండూరి వెంకట సూర్యనారాయణ, పడాల రామారావు ప్రభృతులు ప్రసంగించారు.

నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత వెల్లడిస్తూ కూచిపూడి నాట్యం భారతదేశంలోగల ఇతర నాట్యాలకంటె ప్రముఖమైనదని, అతి ప్రాచీనమయిన కూచిపూడి నాట్య పద్ధతులను ఆధునిక పద్ధతులతో సమన్వయం చేసి కొత్త పాత మేలు కలయికతో కూచిపూడి నాట్య చరిత్రలో నూతన శకం ప్రారంభించనున్నట్టు తెలియజేస్తూ కూచిపూడి నాట్య పద్ధతులను వేదికపై ప్రదర్శించారు.

శ్రీయుతులు సుంకర కనకారావు, పాండురంగారావు గారలు తమకు జరిగిన సన్మానానికి ఉపకరించిన కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ కరిమెరక రామనరసింహులు వందన సమర్పణ గావించారు.

శ్రీ కరిమెరక రామనరసింహులు పైచుట్టుగూరి గౌరవార్థం విందు చేశారు.

ఒకేసారి ముగ్గురు కూతురు శ్రీ పబ్బాయక్ ఈనెల 15వ తేదీన కడకలో ఒక సభలో మాట్లాడుతూ, చైనా దురాక్రమణలను ఎదుర్కొనడానికై ప్రజలలో సమైక్యతను ఉద్దీపింప చేయవలసిందిగా ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు పాలకొల్లులో సన్మానం

పాలకొల్లు, అక్టోబర్ 16—స్థానిక "మహాత్మా మైత్రీ బృందం" ప్రముఖ సినీ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు ఇటీవల సన్మానం జరిపింది. సభకు మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

మైత్రీ బృందం తరపున శ్రీ ఎ. వీరాస్వామిరాజు శ్రీ నాగేశ్వరరావుకు సన్మాన పత్రం సమర్పించారు. మైత్రీ బృందానికి శ్రీ చల్లారావు అధ్యక్షులు.

శ్రీ నాగేశ్వరరావుకు, ఆయన సతీమణి శ్రీమతి అన్నపూర్ణకు మంత్రి శ్రీ అప్పారావు నూతన వస్త్రాలు సమర్పించారు.

శ్రీ కొటికలపూడి వెంకటేశ్వరరావు శ్రీ అక్కినేనికి వెండి షీల్డు బహూకరించారు. ఈ షీల్డును శ్రీ కొసన సైదాబారి తయారు చేశారు.

శాసనసభ్యులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి సభను ప్రారంభించారు.

శ్రీ యుతులు అల్లు రామలింగయ్య, ఇయ్యపు పాండురంగారావు, వంకాయల పురుషోత్తం, బొండాడ వెంకట్రాజు గుప్త, ముదర్ల వెంకట్రామదాసు, బొండాడ రామలింగేశ్వరస్వామి, సుంకర కనకారావు, పడాల రామారావు గారలు ప్రసంగించారు.

శ్రీమతులు బమున, అంజలి, సావిత్రి, శ్రీయుతులు వినిశెట్టి, నాగయ్య, కలం వంపిన శుభాకాంక్షలను శ్రీ వీరాస్వామి రాజు చదివారు.

నటుడు శ్రీ నాగేశ్వరరావు సన్మానానికి ఉచితరీతిని కృతజ్ఞత వెల్లడించారు.

నాటకల, పాటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ బోడిశెట్టి సూర్యారావు బహుమతులను అందజేశారు.

శ్రీ నాగేశ్వరరావును పట్టణంలో ఊరేగించారు.

శ్రీ చల్లా రాజా ఇంటిలో విందు జరిగింది.

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం

కర్నూలు, అక్టోబర్ 16—కర్నూలుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 17 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. వెంకటేశ్వరరావు తెలియజేస్తున్నారు.

ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వాన్ని గురించి పరిశీలన, ప్రదేశ్ రిటర్నింగు ఆఫీసర్ నియామకాలను గురించి చర్చ జరుగగలదట.

డి. బి. హెచ్. ఆంధ్ర శాఖ రజతోత్సవాలు

హైదరాబాద్, అక్టోబర్ 16—దక్షిణ భారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర శాఖ) రజతోత్సవాలకు అధ్యక్షత వహించడానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అంగీకరించినట్టు ఉత్సవ సంఘం కార్యదర్శి శ్రీ శీర్ల బహ్మయ్య తెలియజేశారు.

ఈ వుత్సవాలు జనవరి మేడవ తేదీన ఇక్కడ ప్రారంభమవుతాయి. డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉత్సవాలను ప్రారంభిస్తారట.

మద్రాసు విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. డి. సుందరవడివేలు బ్రిటన్‌లో 40 రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 14 వ తేదీన బొంబాయి బయలుదేరి వెళ్ళినట్టు మద్రాసు వార్త.

(7 వ కాలం తరువాయి)

పురంలో 48, కటుంబాలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడానికి ఆమోదించారు.

వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్‌లను తిరిగి ఇచ్చేందుకు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులకు అనుమతిస్తూ తీర్మానించారు. ఇందుకుగాను 26 వేల రూపాయలు నిధులను కేటాయించారు. ఈ పైనిధులలో మిగిలినట్లయితే కొత్తగా స్కాలర్ షిప్‌లు ఇవ్వాలని కూడా ఆ అధికారులను ఆదేశించారు.

హరిజన విద్యార్థులకు కూడ స్కాలర్ షిప్‌లను తిరిగి మంజూరు చేయాలని ఆదేశించుతూ అందుకు 65 వేల రూపాయలను కేటాయించారు. స్కాలర్ షిప్‌లకై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేయాలని కూడా తీర్మానించారు.

పీపుసపల్లి బ్లాక్ ఏరియాలోని 15 సాంఘిక సంక్షేమ పాఠశాలను పంచాయతీ సమితికి ఈనెల 1 వ తేదీనుంచి అప్పగించాలనికూడా తీర్మానించారు

మంచినీటి సరఫరా పథకాలను కూడా ఆమోదించారు. పంచాయతీ సమితులు ఈ పథకాలను దశలవారీగా అమలుజరపాలని సిఫారసు చేశాయి.

జిల్లాలో ఇంగ్లీషు బోధన భాషగా పాఠశాలలను ఏర్పాటుచేయడానికిగాను భూమి, డబ్బురూపంలో విరాళాలను సేకరించడానికి ప్రతి సంవత్సరం అందుకుగాను తమ వాటాను చెల్లించడానికి నిర్ణయిస్తూ తీర్మానించారు.

తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా సమన్వయ సంఘం సమావేశంలో కలెక్టర్ డాక్టర్ రామ్ కె వేపా బ్లాక్ డెవలప్‌మెంటు అధికారుల కృషిని సమీక్ష చేశారు. పంచాయతీ రాజ్, బాలల దినోత్సవం మున్నగువాటిపై చర్చ జరిగినది.

పొదుపు ఉద్యమం సఫలీకృతం కావడానికి బి. డి. వోలు, జిల్లా అధికారులు కృషి చేయాలనికూడా ఆయన అభ్యర్థించారు.



గుంటూరు మార్కెటింగ్ సొసైటీ నూతన భవన ప్రారంభోత్సవ సందర్భంలో అధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రసంగిస్తున్న దృశ్యం

మున్సిపల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు సవరణ వేతనాలు

వెంటనే అమలుజరపాలని ఎం. ఎల్. సి. ల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 16—శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధివర్గ సభ్యులు శ్రీయుతులు వి. పి. రామచారి, డి. వి. సుబ్బాశాస్త్రి, పి. శ్రీరామమూర్తి, పి. నరసింగరావుగారలు ఇక్కడొక ప్రకటనచేస్తూ, ఎయిడెడ్ సెకండరీ పాఠశాలలలోని ఉపాధ్యాయుల వేతనాలను సరాసరి ఆయా సంస్థ ప్రధానాధికారుల ద్వారా అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శాసన మండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధి వర్గం, విద్యామంత్రికి ఒక విజ్ఞప్తి పంపుతూ, ఎయిడెడ్, మేనేజ్‌మెంట్‌లోవున్న సెకండరీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల వేతనాలు సక్రమంగా అందడంలేదని తెలియజేశారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలియజేసినప్పుడల్లా, తాత్కాలికంగా చర్యలు తీసికొనబడుతున్నట్టు శాసన సభ్యులకు తెలియజేయడం జరుగుతున్నదని, ఈ విషయంలో, వారికి సక్రమంగా ప్రతి నెలా వేతనాలు అందడానికై శాశ్వత చర్యలను తీసికోవాలని వారు కోరారు. ఎయిడెడ్ పాఠశాలలకు గ్రాంటుల విషయంలో రూపొందించిన సవరణ నిబంధనలు తిరిగి తగు విధంగా సవరించాలని, విద్యార్థుల నుంచి వసూలు చేసిన జీతాలను స్టేట్ బ్యాంకులో కాని, సబ్ ట్రెజరీలలో కాని డిపాజిట్ చేయవలసిందిగా ఎయిడెడ్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వు విధించి, ఉపాధ్యాయుల నెలసరి వేతనాలు, అయా జిల్లా విద్యాశాఖాధికారులచే సంస్థల ప్రధానాధికారుల పేర జారీ చేయబడిన "చెక్కుల" రూపంలో చెల్లించేటట్టు చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

సవరించిన పాఠశాలల గ్రాంటుల నిబంధనను తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపచేయాలని వారు కోరారు.

మునిసిపల్ స్కూల్స్‌లో పని చేసే ఉపాధ్యాయులకు, కిరవు భత్యం, మూల వేతనంతో కలుపుకూ రూపొందించిన సవరణ వేతనాల స్కేల్స్‌ను పెంటనే అమలుజరుపుతూ ఉత్తర్వు విధించాలని కూడా వారు మున్సిపల్ పరిపాలనా మంత్రికి మరొక విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, భీమాసౌకర్యాలు కలిగించే పథకాన్ని ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల మధ్య తేడాలు తొలగించాలని కూడా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

"శ్రీ కృష్ణాతి మానుషతత్వం"

గుంటూరులో గ్రంథావిష్కరణ

గుంటూరు, అక్టోబరు 16—శతావధాని, ప్రాణదార్యదివి రంగాచార్యులవారు రచించిన "శ్రీ కృష్ణాతి మానుషతత్వ" చతుర్థ భాగం విజయదశమినాడు రామమోహన ఆయుర్వేద కళాశాలలో ఆంధ్రప్రదేశ్ సంస్కృత విద్యాధికారి శ్రీ కె. లక్ష్మణశాస్త్రిగారి అధ్యక్షతన జరిగిన సభలో ఆవిష్కరించబడింది.

ఈ సభ విజ్ఞాన వర్ధని పరిషత్తువారి ఆధ్వర్యాన జరిగింది. అష్టావధాని మధ్యశ్రీ కాశీ కృష్ణాచార్యులవారు సభను ప్రారంభించారు.

అష్టావధాని గ్రంథకర్త శ్రీ రంగాచార్యుల వారికి "కవి వాగ్విపతి" బిరుదు ప్రదానం చేసి ఆశీర్వదించారు. శ్రీ వన్నె పూర్ణప్రజ్ఞాచార్యులవారు గ్రంథంలోని కొన్ని పద్యాలు చదివి వివరించారు. వాటి వైశిష్ట్యాన్ని వివరించారు.

శ్రీయుతులు పిల్లలమర్రి హనుమంతరావు, మిన్నగంటి గురునాథశర్మ, బంధ్యాల పాపయ్యశాస్త్రి, అంబటిపూడి నరసింహశాస్త్రి గారలుకూడా మాట్లాడారు.

సన్మానితికి సమాదానమిస్తూ శ్రీ రంగాచార్యులవారు కృతజ్ఞతను తెలిపారు.

శ్రీ వి. వి. నరసింహారావు వందన సమర్పణతో సభ ముగిసింది.



నెల్లూరు: నిరాయుధీకరణ వారోత్సవ సందర్భంలో స్థానిక శాంతి సంఘం ఈ నెల 7 వ తేదీన సమావేశం ఏర్పాటు చేసింది శాంతి ప్రాధాన్యతను వివరిస్తూ, శ్రీ యం. సుందరాచారి, డాక్టర్ ఏ రామచంద్రారెడ్డి డాక్టర్ యస్. జి. ఆర్. మూర్తి, వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి శాసన సభ్యులు శ్రీనివర్తి వేమయ్య, శ్రీ పైడా సుబ్బరామయ్య ప్రభృతులు ప్రసంగించారు. శాంతి సంఘం కార్యదర్శి శ్రీ పి. గోపాలరావు వందన సమర్పణ చేశారు.

నంద్యాల : స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో శ్రీ మల్లు సుబ్బారెడ్డి అధ్యక్షతన ఇటీవల వన్యమృగ రక్షణ వారోత్సవం జరిగింది. శ్రీ లక్ష్మయ్యనాయుడు వన్యమృగ రక్షణ వారోత్సవం ఆవశ్యాన్ని వివరించారు. శ్రీ యుతులు నివర్తి వెంకటసుబ్బయ్య, రాయసం శేషగిరిరావు, రమణమూర్తి, రామచంద్రరావు మొదలగువారు కూడా ప్రసంగించారు.

* * *

కర్నూలు జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షతన ఎన్నిక జరిగింది. శ్రీయుతులు ఇ. రామిరెడ్డి, జి. రామిరెడ్డిగారలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నర్సాపురం : ఇటీవల ప్రవ్యాత నినీ నటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు వారి సతీమణి శ్రీమతి అన్నపూర్ణగార్లు పాలకొల్లు వచ్చారు. ఈ సందర్భంలో శ్రీ ఆర్. యస్. శివరావుగారి కుమార్తె కుమారి దేవి భరత నాట్య ప్రదర్శన మిచ్చారు. శ్రీ నాగేశ్వరరావు కుమారి దేవి నాట్యాన్ని కొనియాడి, ఆమెకు రజత పేటికను బహూకరించి, ఆశీర్వదించారు.

విజయనగరం : స్థానిక రోటరీక్లబ్ వార్షిక సమావేశం ప్రేమసమాజ భవనం (హాల్‌బాగ్) లో జరిగింది. సభకు రోటరీ ప్రెసిడెంటు శ్రీ మాధవవర్మ అధ్యక్షత వహించారు. ఆనాడు స్థానిక రోటరీ మెంబరు గౌరవనీయ కోశాధికారి శ్రీ పైడా ఆనంద మోహన్ సుమారు రెండువేల రూపాయల విలువగల పంపుసెట్టును రోటరీ క్లబ్ ద్వారా ప్రేమ సమాజానికి బహూకరించారు. శ్రీ వసుమూర్తి సుబ్బారావు దానిని ప్రేమ సమాజంతరపున స్వీకరించారు. శ్రీయుతులు ఆనందమోహన్, వసుమూర్తి వీరభద్రస్వామి, దివాసీగారలు ఉపన్యసించారు. డాక్టర్ మోహనరావు వందన సమర్పణ చేశారు.

కాకినాడ: దసరా ఉత్సవాల సందర్భంలో స్థానిక సరస్వతీ గానసభ వారు తమ ఏడవ రోజు కార్యక్రమంలో వర్మశ్రీ డాక్టర్ ద్వారం వెంకటస్వామి నాయుడు వయోలిన్ కచేరీ జరిగినది. మృదంగం వాయించినవారు శ్రీ కొలంక వెంకటరాజు. ఎనిమిదవ రోజు, తొమ్మిదవ రోజు కార్యక్రమంలో శ్రీమతి టి. సీత పాట కచేరి మద్రాసుకు చెందిన శశికళ. మూల బృందంవారి భరత నాట్యం ప్రదర్శనలు జరిగినవి. చివరి రోజున వీరపాండ్య కట్టబొమ్మన్ నాటక ప్రదర్శన జరిగింది.

* * *

స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ పి. వి. యన్. రాజు చెందిన వెయ్యి రూపాయల విలువచేయు రెండు గేదెలు ఈ నెల ఆరవ తేదీన పిడుగుపాటుకు గురియై మరణించాయి.

చల్లపల్లి : బందరు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వి. నారాయణరావు బందరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యిన్‌ఛార్జి శ్రీ కె. రాజమోహనరావు సహాయంతో చల్లపల్లి జూదగృహాలపై దాడిచేసి సుమారు రెండువందల రూపాయలను స్వాధీనపరచుకొని, 19 మంది జూదరులను అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది. అక్కడక్కడా చల్లర దొంగతనాలను చేసి బందరు మార్కెట్టులో అమ్మకం చూపుతున్న దొంగలను ఎ. ఎస్. ఐ. ఇస్మాయిల్‌ఖాన్ పట్టుకొని అరెస్టు చేశారు.

అనంతపురం : అనంతపురం తాలూకా కచేరి ఆవరణలో ఇటీవల దేశ సమైక్యతా వారం జరుపబడింది. సమాచార శాఖవారు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అనేక మంది అధికారులు, అనధికారులు దీనిలో పాల్గొన్నారు. డివ్యూటీ కలెక్టరు శ్రీ కె నారాయణరావు, తాహశీల్దారు శ్రీసాలోమన్ గారలు స్వాగతం చెప్పారు. జిల్లా కలెక్టర్ శ్రీ మజరుల్ హక్ సభలో మాట్లాడారు. ముందుగా కలెక్టరు సమైక్యతా ప్రమాణాన్ని స్వీకరించారు. తర్వాత జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బి. సి. నాగిరెడ్డి, జిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ ఎం. పురుషోత్తమ శర్మ, మునిసిపల్ కమిషనర్ శ్రీ సయ్యద్ హుస్సేన్ మొదలగువారు ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత సభికులంతా ప్రమాణపత్రాలలో సంతకాలు చేశారు.

పామర్రు : భారత సమితి ఆధ్వర్యాన ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ పల్లా రామానాయుడు కాట్రుపనరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి పీరాంజనేయులు, బాగంటి శరభయ్యగారలు శ్రీ విశ్వనాథంగారి దేశసేవను కొనియాడారు.

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం లారీ రవాణా కార్మిక సంఘ కార్యవర్గ ఎన్నికలు యిటీవల జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ టి. జానకిరామరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ పెరిన్, కార్యదర్శిగా శ్రీ కె. రామచంద్రరావు ఎన్నికయ్యారు.

చేనేత పరిశ్రమకు రంగుల సప్లయి

సరసమైన ధరలకు అందించాలని ప్రదేశ్ మాస్టర్ వీవర్స్ సభలో అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, అక్టోబర్ 16—ఆంధ్రప్రదేశ్ మాస్టర్ వీవర్స్ జనరల్ బాడీ సమావేశం ఇటీవల ఆర్సానిమేషన్ ప్రెసిడెంటు శ్రీ తాడివర్తి శ్రీకంఠం అధ్యక్షతన గుంటూరులో జరిగినది. వివిధ జిల్లాల నుంచి సుమారు వందమంది సభ్యులు హాజరయ్యారు.

సభా ప్రారంభంలో శ్రీమతి రాజమన్నీ దేవి, డాక్టరు సుబ్బరాయన్, శ్రీ యం. పట్టాభిరాజు గారల మరణం పట్ల సంతాప తీర్మానాలు చేశారు.

చేనేత పరిశ్రమలో మాస్టరు వీవర్సుకుగల ప్రముఖ స్థానం, చేనేత పరిశ్రమ సమగ్ర రక్షణ పథకంలో మాస్టరు వీవర్సు ప్రాధాన్యాన్ని, ఉనికిని గుర్తించి, చేనేత పరిశ్రమ రక్షణ పథకాలను రూపొందించాలని, 40 అంగుళాలు అంతకు మించిన వెడల్పుగల వస్త్రాల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు కేటాయించడం వల్లనే చేనేత పరిశ్రమకు శాశ్వత రక్షణ కలుగగలదని చేనేత పరిశ్రమకు అత్యంత ముఖ్యమైన నూలు, రంగులు నిత్య జీవితావసర వస్తువులను సరసమైన ధరలకు చేనేతవారికి సప్లయి చేయించడం అవసరమని శ్రీ శ్రీకంఠం తమ అధ్యక్ష వన్యాసంలో చెప్పారు.

తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి నివేదించడానికి శ్రీ కంఠం నాయకత్వాన ఒక రాయబారవర్గం త్వరలో ఢిల్లీ వెళ్ళనున్నది.

కాకినాడలో రఘుపతి వెంకటరత్నంగారి జయంతి

కాకినాడ, అక్టోబరు 16—బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి శత జయంత్యుత్సవ మహాసభ స్థానిక సూర్యకళా మందిరంలో 27 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరగనుంది. మద్యపాన నిషేధశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహిస్తారని ఉత్సవ సంఘం కార్యదర్శి శ్రీ తారకం తెలియజేస్తున్నారు.

కోనసీమలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

బృహత్తర ప్రణాళిక అమలుకు ప్రభుత్వానికి జిల్లా పరిషత్తు అభ్యర్థన

మొన్న వరదలకు దెబ్బతిన్న రహదార్ల మరమ్మతులకు 12½ వేలు మంజూరు చేయాలని కూడా విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, అక్టోబర్ 16—కోనసీమలో మత్స్యపరిశ్రమాభివృద్ధికి బృహత్ ప్రణాళికను అమలుజరపాలని, గొల్లప్రోలు గ్రామాన్ని వ్యవసాయ పారిశ్రామిక కేంద్రంగా ఎన్నిక చెయ్యాలని తూర్పు గోదావరి జిల్లా పరిషత్ స్థాయి సంఘం జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ్. కె. వేపా అధ్యక్షతన ఇటీవల సమావేశమై తీర్మానించినది.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ తోట రామస్వామితో సహా స్థాయి సంఘాల సభ్యులు ఆ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ టి. త్రియంబకం కూడ సమావేశానికి హాజరయ్యారు.

కోట నందూరు పంచాయతీ సమితి కార్యాలయ భవన నిర్మాణానికి గాను 49 వేల రూపాయల మేరకు సమర్పించిన అంచనాలను ఆమోదించారు. ఇటీవల వరదల వల్ల కోట నందూరు, పెండూడి పంచాయతీ సమితులలోని రహదారులు దెబ్బతిన్నాయని వాటి మరమ్మత్తుల నిమిత్తం 1. 25 లక్షల రూపాయలు ప్రత్యేకంగా మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించుతూ తీర్మానించారు.

జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని రహదార్ల అభివృద్ధి నిమిత్తం 13 వేల రూపాయలు మంజూరు చేశారు. 62-63 సంవత్సరంలో 50 చిన్న నీటి పారుదల పథకాలకు గాను 70,295 రూపాయలు మంజూరు చేశారు.

మంచినీటి బావుల త్రవ్వకాలకై రాజానగరం, కోరుకొండ, రాయవరం, సామర్లకోట, పెద్దాపురం, రంగంపేట పంచాయతీ సమితులకు తలా 15 వేల రూపాయలు మంజూరు చేశారు.

రంగంపేట, రాయవరం, రామచంద్రపురం సమితులు ఆయిల్ ఇంజన్లు, విద్యుచ్ఛక్తి మోటార్లు కొనుగోలు చేయడానికిగాను ఏడు వేల రూపాయలు మంజూరు చేస్తూ తీర్మానించారు.

వరదలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో మరమత్తుల నిమిత్తం 60 వేల రూపాయలు మంజూరు చేయవలసినదనిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కోనసీమ ప్రాంతంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి మాస్టర్‌ప్లానును ప్రభుత్వం అమలుపర్చాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

"వ్యవసాయ పారిశ్రామిక కేంద్రం"గా అభివృద్ధి చేయడానికి గొల్లప్రోలు గ్రామాన్ని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ తీర్మానించారు.

ఎన్నికచేసిన గ్రామాలలో స్త్రీలకు హిందీభాష బోధించు పార్టుటైమ్ ఉపాధ్యాయుల వేతనాలను సాధారణ నిధులనుంచి సమితులు మంజూరు చేయడాన్ని ఆమోదించవలసినదిగా ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

లలి చెరువులో 50 హరిజన కుటుంబాలకు, అంజూరులో 63, అయినాపురంలో 15, హంసవరంలో 245, జగన్నాధ

[మిగతా 2 వ కాలంలో]

ఆకాశవాణి

గురువారం, అక్టోబర్ 18

(శక 1884 ఆశ్వయుజ 25)

విజయవాడ

222 - 1 మీ. (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత. 6-35 భక్తి రంజని : రామదాసు కృతులు- ఎస్ గోపాలరత్నం. ఎస్. వి. గోవిందాచార్యులు, ఎస్. వి వి. జగన్నాధాచార్యులు. 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీత శిక్షణ. 7-30 సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం. 8-00 ఆంగ్లమున వార్తలు. 8-30 నాదస్వరం. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం : (హైదరాబాద్ నుంచి రిలే) 1-00 నాదస్వరం. 1-30 గీతమంజరి. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుంచి రిలే). 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుంచి రిలే). 8-30 ఆకాశవాణి వార్తావాహిని. 8-40 గానసుధ. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-15 ఫిల్మ్ సంగీతం. 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే). 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - బి

వివిధ భారతి

(200 మీ॥ 1,500 కి॥ సైకిళ్లు)

ఉ॥ 7-00 నుంచి 9-00 గం.
మ॥ 11-00 నుంచి 12-08 గం.
సా॥ 2-00 నుంచి 8-00 గం.

పండగలకు, ఆదివారాలలో

ఉ॥ 7-00 నుంచి 9-00 గం.
మ॥ 10-15 నుంచి 12-00 గం.
సా॥ 2-00 నుంచి 8-30 గం.

హైదరాబాద్ - ఎ

405 - 4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత. 6-35 భక్తి రంజని : (విజయవాడ నుంచి రిలే) 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీత శిక్షణ. (విజయవాడ నుంచి రిలే). 7-30 సంగీత పరిచయ కార్యక్రమం. 7-45 బృందగానం. 8-00 ఆంగ్లమున వార్తలు. 8-30 విజయవాడ వలె. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం. 1-30 లలిత సంగీత : కె. సరళాదేవి. 1 50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 7-00 తెలుగులో వార్తలు. 7-30 భారతీయ సంస్కృతి-ఉత్తరాదివారి సేవ : తిరనాళ్ళు, పండుగలు- ప్రసంగం : సి.ఎస్ ఆర్. ఆంజనేయశాస్త్రి. 7-45 రాగం తానం, పల్లవి (మద్రాసు నుంచి రిలే). 8-30 ఆకాశవాణి వార్తావాహిని. 8-45 మీరా భిర్వాడ్కర్ : భజన్. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం ; ఆస్పామీ మాతృక : లక్ష్మీనాథ్ గవర్నమెంటు రివైజ్డ్ స్కేళ్ళ ప్రకారము జీతము, అలవెన్సులు యివ్వబడును. దరఖాస్తులు వారి వయస్సు, కులము, యోగ్యతలు, మందులు తయారు చేయుటలోను, కాంపౌండర్లకు శిక్షణ యిచ్చుటలోను గల అనుభవమును వారి అర్హతలను తెలియజేయు పత్రముల నకళ్లు దరఖాస్తులలోపాటు పంపవలెను.

(సం) యస్. యమ్. మూర్తుబా.
కమిషనరు.

నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్సిటీ

డిగ్రీలు, డిప్లమాలు మరియు పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమాలు ప్రదానం చేయడానికై రామనవ స్నాతకోత్సవం, 1962 డిసెంబర్ 8వ తేదీ సాయంకాలం 5 గంటలకు వాల్తేరులోని యూనివర్సిటీ ఆవరణలో జరుగును. ఈ స్నాతకోత్సవంలో స్వయంగా గాని లేక విరోషింగా గాని తమ డిగ్రీలు లేక డిప్లమాలు లేక పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమాలను తీసుకొనగోరు అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్ణీత ఫారములో నిర్వహించిన ఫీజుతో సంబంధించిన జాబితాతో కలిపి రిజిస్ట్రారుకు 1962 నవంబరు 10వ తేదీలోగా పంపవలెను. ఈ అవసరానికై కావలసిన ముద్రింపబడిన దరఖాస్తు ఫారములు యూనివర్సిటీ కార్యాలయం నుంచి పొందవచ్చును.

(అనుమతిని)
యూనివర్సిటీ కె. వి. గోపాలస్వామి.
ఆఫీసు, వాల్తేరు. రిజిస్ట్రార్.10-10-62.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ రాజమండ్రి డి॥ మునసబు కోర్టులో

I.A. 1022 of 1962
O.S. 130 of 1962

A.D. Augustus ...పిటిషనర్ (వాది)
and
St. Paul's Church and others
రెస్పాండ

"ఇండియాతో కయ్యానికి కాలు దువ్వుతున్న చైనా"

సరిహద్దు వివాదం అది సృష్టించినట్టిదేనని "సిలోన్ డెయిలీ న్యూస్" నిశితవిమర్శ

కొలంబో, అక్టోబర్ 16—

ఇటీవల ఇండియా, చైనా సరిహద్దులలో ఏర్పడిన సంక్షోభాన్ని చైనాయే సృష్టించిందని, దాని అవకాశవాద విధానాలే ఈ సంక్షోభానికి కారణమని ప్రపంచంలోని ప్రజాస్వామ్య ప్రియులైన ప్రజలందరికి తెలుసునని "సిలోన్ డెయిలీ న్యూస్" నేడొక సంపాదకీయంలో పేర్కొన్నది

సింహళంలో విశేష ప్రచారంగల ఈ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది.

"ప్రస్తుతం చైనా అనుసరిస్తున్న విధానాన్ని - ప్రధాని నెహ్రూ పలుకులలో "మరు దురాక్రమణ చేసి ఆతరువాత సదభాషణలకు సిద్ధ, కావడం"గా పేర్కొనవచ్చు.

"ఒక ప్రక్క వంతశీల సూత్రాల పట్ల తమకు విశ్వాసం కలదని చెబుతూనే వాటికి విరుద్ధంగా సైనిక దురాక్రమణకు చైనా పాల్పడినప్పటికీ, ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించు కొనడానికి ఇంత కాలంగా ఇండియా నాయకులు సహనం వహిస్తూ వచ్చారు.

"చైనాతో తమకుగల విభేదాలతో దానికి సమితిలో సభ్యత్వ సమస్యను ఇండియా ఎన్నడూ ముడిపెట్టలేదు

"అయితే, ఏదేశం కూడా తన భూభాగాన్ని ఇతరులు దురాక్రమణ కిస్తే సహించలేదు."

హాంకాంగ్‌లో భారతీయ వ్యాపారులు

ఇండియాలో పంచశీలపట్ల ఆసక్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—కేంద్ర నౌకా వాణిజ్య శాఖమంత్రి శ్రీ రాజబహదూర్ నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, హాంకాంగ్‌లోని భారతీయ వ్యాపార సంస్థలు, ఇండియాలో కొన్ని పరిశ్రమలలోను, టోకుగా వ్యాపారంలోను పెట్టుబడులు పెట్టగలమని తెలియజేసినట్టు చెప్పారు

ఇండియాలో ఆయిలు హోటళ్ళ నిర్మాణానికి కోటి రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చగలమని హాంకాంగ్‌లోని వ్యాపార బృందం (భారతీయ) హామీ ఇచ్చినదని చెప్పారు.

అఖిల భారత రేవు కార్మికుల సమాఖ్యలోని కార్యవర్గం రెండు రోజుల సమావేశం ఈ నెల 17 వ తేదీనుంచి కలకత్తాలో ప్రారంభ మవుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. చటర్జీ ప్రకటించారు.

డాంగే పౌర సన్మానానికి నిరసన

భోపాల్‌లో హర్తాల్

భోపాల్, అక్టోబర్ 16—కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ డాంగేకు స్థానిక మునిసిపల్ కౌన్సిల్ పౌరసన్మానం జరిపినందుకు, నిరసనగా నిన్న ఇక్కడ పాక్షికంగా హర్తాల్ జరిగింది.

ఈ హర్తాల్‌కు చైనా దురాక్రమణ వ్యతిరేక సంఘం అధ్యక్షుడు వహించింది నగరంలో అనేక దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేశారు. ఫ్యాక్టరీలకు తక్కువ సంఖ్యలో కార్మికులు హాజరైనారు.

డాంగే పౌర సన్మానానికి ముందు కమ్యూనిస్టు కార్యకర్తలు, చైనా దురాక్రమణ వ్యతిరేక సంఘం కార్యకర్తలకు మధ్య మొన్న శనివారం జరిగిన సంఘర్షణలో 50 మంది గాయపడిన విషయం పాఠకులకు విదితమే

ప్రత్యర్థి వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జీ, బాష్పవాయువు ప్రయోగం చేయవలసి వచ్చింది. నగరంలో వారం రోజులవరకు 144 వ సెక్షన్ అమలు చేస్తారు.

కేరళ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ బలం పెరుగుదల

తిరువేంద్రం, అక్టోబర్ 16—కేరళ అసెంబ్లీలో స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎం. నారాయణ కురుప్‌ను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో చేర్చుకొనడానికి నిశ్చయించినట్టు పార్టీ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

ఈ నిర్ణయం ఫలితంగా కేరళ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ బలం 62 కు (స్పీకర్ మినహాగా) పెరిగింది

శ్రీ కురుప్ 1960లో జరిగిన మధ్యంతరపు ఎన్నికలలో మలబారులోని బలుసౌరి నియోజకవర్గం నుంచి పి. ఎస్. పి అభ్యర్థిగా అసెంబ్లీకి ఎన్నికైనారు. ఆయన తర్వాత ప్రజా సోషలిస్టు పార్టీ నుంచి రాజీనామా చేశారు.



హైదరాబాద్‌లో కొత్తగా స్థాపించిన వాటర్ మీటర్ ఫ్యాక్టరీలో పరికరాలను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, పరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, అక్టోబర్ 16—శ్రీ డి. వి. కృష్ణారెడ్డిని నెల్లూరు జిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేట్‌గా నియమించారు.

న్యాయశాఖ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణస్వామికి అర్హతలులో బదిలీ 2-10-62 నుంచి 27-10-62 వరకు జీతంపై శలవును ఆదనంగా మంజూరు చేశారు.

రాష్ట్ర శాసనసభ అసిస్టెంటు కార్యదర్శి శ్రీ మీర్జాహబీబుల్లాబేగ్ 1963 జూన్ 10వ తేదీన పదవీ విరమణ చేస్తారు.

కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధానవిర్వాహణాధికారిగాఉ న్నడిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ పి. సుబ్బన్నను శ్రీ కె అజ్మతుల్లాఖాన్ స్థానే కడప (ఉత్తర) సర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా నియమించారు.

శ్రీ కె. అజ్మతుల్లాఖాన్‌ను బదిలీపై చిత్తూరులో డిప్యూటీ రిజిస్ట్రార్‌గా నియమించారు ప్రస్తుతం తిరుపతిలోని డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె జె వెంకోబారావు చిత్తూరులోని డిప్యూటీ రిజిస్ట్రార్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

మెదక్ జిల్లాలోని పటాన్‌చేరు ప్రాంతీయ కోళ్ళ పెంపకం కేంద్రం అధికారి శ్రీ యన్. వి. భాస్కర్‌కు అర్హతలకు లోబడి 10-10-62 నుంచి 23-10-62 తేదీ వరకు శలవు మంజూరు చేయబడినది. ఆయన తమ పదవీ బాధ్యతలను జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధికారికి అప్పగించ వలసినదిగా కూడా ఉత్తర్వులు జారీఅయ్యాయి శలవు అనంతరం శ్రీ భాస్కర్‌ను అదే పదవిలో నియమించారు.

ఎజెన్సీ అభివృద్ధికి ప్రత్యేక అధికారిగా పనిచేస్తున్న శ్రీ యం. ముత్తు గోపాల్ 10-10-62 వ తేదీన పదవి విరమణ చేయవలసిన వయస్సు వస్తుంది అయితే ఆయనను తిరిగి మరొక ఏడాదిపాటు అదే పదవిలో నియమించుతూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖలో లోగడ ఇన్‌స్పెక్టరు జనరల్‌గా పనిచేసిన శ్రీ జి. యన్. రెడ్డి శలవునుంచి తిరిగివచ్చిన తదుపరి అదేశాఖలో అసిస్టెంటుఇన్‌స్పెక్టరు జనరల్‌గా నియమించుతూ ఉత్తర్వులు జారీ చేశారు

శ్రీ కె కాశీవిశ్వనాథంను తాత్కాలికంగా గుంటూరు సర్కిల్ బాయిలర్స్ ఇన్‌స్పెక్టరుగా నియమించారు. ప్రస్తుతం కర్నూలు సర్కిల్ బాయిలర్సు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. జగదేశ్వరరావు నుంచి ఆ పదవి బాధ్యతలను శ్రీ కాశీవిశ్వనాథం స్వీకరిస్తారు.

కుమారి ఆర్. వి. పద్మావతి దేవిని నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమించుతూ, జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయ బడ్డాయి. ఆమె చిత్తూరులోని ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా, తమ విధులను నిర్వహిస్తారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. వి. సుబ్బయ్య న్యూఢిల్లీలోని జాతీయ ప్రాథమిక విద్యా కేంద్రంలో శిక్షణ అనంతరం తిరిగి ఆదోనిలో విద్యాశాఖాధికారిగా నియమించుతూ ఉత్తర్వులు జారీ చేశారు.

అరకు ఏజెన్సీ రేంజిలో డిప్యూటీ విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న శ్రీ వి. సీతారామశాస్త్రిని పల్లిపాడులోని ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బదిలీ చేశారు.

తణుకులో జిల్లా విద్యాశాఖ అధికారికి సర్వెంట్ అసిస్టెంటుగా పని చేస్తున్న శ్రీ యం వి. ప్రసాద్ పెంటపాడులో ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా నియమించారు.

చిత్తూరుజిల్లా పరిషత్ విద్యాశాఖాధికారి శ్రీ బి. స్వామిదాస్‌ను నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

పెద్దాపురంలో జి. యం. ఎ. శాస్త్రీయ అసిస్టెంటు శ్రీ డి. వి. నరసింహారావుని దంద్రగిరిలో ప్రత్యేక అధికారిగా బదిలీ చేశారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ కె. సుధాకర్‌రావును సత్తెనపల్లి నుంచి బదిలీచేసి నర్సారావుపేటలో శ్రీ యం పిచ్చేశ్వరరావు స్థానే నియమించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం. పిచ్చేశ్వరరావును నర్సారావుపేటలో అసిస్టెంటు ఎగ్రానమిస్టుగా నియమించారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం అచ్చన్నశాస్త్రిని పిడుగురాళ్లనుంచి బదిలీచేసి గుంటూరులో నూనెవిత్తనాల విస్తరణ అధికారిగా నియమించారు.

శలవు అనంతరం శ్రీ యం ఆర్. నర్సేనాను సూర్యాపేటలో అసిస్టెంటు వ్యవసాయ శాఖ ఇంజనీరుగా నియమించారు. ఈ ఉత్తర్వులు 10-10-62 తేదీనుంచి అమలులోకి వస్తాయి.

శలవు నుంచి తిరిగి వచ్చిన తరువాత శ్రీ మహమ్మద్ హసీం అలీని వ్యవసాయ శాఖ డైరెక్టరేట పర్సనల్ అసిస్టెంటుగా 11-9-62 నుంచి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడాయి.

వ్యవసాయ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ సి వెంకటేశ్వరరావుకు 18-9-62 నుంచి 7-10-62 వరకు అర్హతకులోబడి 20రోజులు జీతంపై శలవు మంజూరు చేయబడినది.

శ్రీ సి. వెంకటేశ్వరరావు శలవుపై వున్నకాలంలో ఆ పదవిని శ్రీ కె. ఇ. నారాయణ నిర్వహిస్తారు.

వ్యవసాయశాఖ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ యస్. రమేంద్రనారాయణ్ 10-10-62 నుంచి 26-10-62 వరకు 17 రోజులు జీతంపై శలవు మంజూరు చేశారు. ఆయన తమ పదవి బాధ్యతలను శ్రీ కుర్షీద్ అలీకి అప్పగించాలని కూడా ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

శలవు అనంతరం శ్రీ రమేంద్రనారాయణ్‌ను అదే పదవిలో నియమిస్తూ ఉత్తర్వులు యిచ్చారు.

మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ గులాం మహమ్మద్‌ను అసిస్టెంట్ ఎగ్రానమిస్టుగా నియమిస్తూ జారీచేసిన ఉత్తర్వు రద్దు చేయబడ్డాయి.

30 యేళ్లనాటి ప్రథమ పౌర విమానం: నాటి వైమానికుడు

తిరిగి అదే విమానంలో ఆ వైమానికుడు శ్రీ జె. ఆర్. డి. తాతా పయనం

బొంబాయి, అక్టోబరు 16— "ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్" విమాన సంస్థ అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. డి తాతా నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, దేశంలో అధిక సంఖ్యాకులు విమానాలలో ప్రయాణం చేయడానికి వీలుగా రేట్లను తగ్గించడం అవసరమని చెప్పారు.

దేశ ఆర్థిక పునర్నిర్మాణంలో ప్రధాన పాత్ర వహిస్తున్న పౌర విమానయాన రంగం పెంపొందడానికి భారత ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆయన తన కృతజ్ఞత తెలిపారు.

శ్రీ తాతా నిన్న కరాచీ నుంచి లియోపార్డ్‌మాన్ విమానాన్ని స్వయంగానడుపుతూ, అహమ్మదాబాద్ మీదుగా ఇక్కడికివచ్చారు. ఆయన జూహు విమానాశ్రయంలో దిగగానే అనేక మంది పౌర విమానశాఖ ఇంజనీర్లు ఘన స్వాగత మిచ్చారు.

సంస్థను 30 సంవత్సరాలక్రితం స్థాపించినప్పుడు కరాచీనుంచి, బొంబాయికి మొదటిసారిగా శ్రీ తాతాయే విమానాన్ని నడిపారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ శ్రీ తాతాకు అభినందన సందేశం పంపారు. ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్ సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఆర్. పాటిల్ శ్రీ తాతాకు విమానాశ్రయంలో ఘనస్వాగత మిచ్చి పూలమాల వేశారు.

రుమేనియా అధ్యక్షుడు శ్రీ డెజ్

బెంగుళూరులో హిందుస్థాన్ విమాన కర్మాగారం సందర్శన

బెంగుళూరు, అక్టోబర్ 16— రుమేనియా అధ్యక్షుడు శ్రీ జి జి డెజ్ బృందం ఇక్కడ హిందుస్థాన్ విమానకర్మాగారాన్ని సందర్శించింది. వీరి వెంట మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, కేంద్ర మంత్రి శ్రీ జైనుల్‌లాల్ హాథీ ప్రభృతులు వున్నారు ఫ్యాక్టరీని సందర్శించిన అనంతరం అక్కడి "విజిటర్స్ బుక్"లో తమ స్నేహవాంఛను గురించి వ్రాశారు.

అనంతరం రుమేనియా అధ్యక్షుని బృందం, భారతీయ టెలిఫోన్ పరిశ్రమ, చేతి వృత్తుల మ్యూజియం, హిందుస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ. భారత వైజ్ఞానిక సంస్థలను సందర్శించారు

ఆగ్రా పయనం

బెంగుళూరు, అక్టోబర్ 16— రుమేనియా అధ్యక్షుడు శ్రీ జి జి. డెజ్. ప్రధాని శ్రీ మారర్ ప్రభృతులు నేడుదయం 9-30 గంటలకు ఇక్కడనుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి ఆగ్రా వెళ్ళారు

[8 వ కాలం తరువాయి]

పార్ట్ II ఆడిటింగ్. బుక్-కీపింగ్ : 2889 90 91 909.

విజయవాడ :

పార్ట్ I కోఆపరేటివ్ హిస్టారికల్ జనరల్, ప్రిన్సిపుల్స్, కోఆపరేటివ్ లా : 2913 14

పార్ట్ II ఆడిటింగ్. బుక్-కీపింగ్ : 2915 16 17

అనంతపురం :

పార్ట్ I కోఆపరేటివ్ హిస్టారికల్ జనరల్, ప్రిన్సిపుల్స్, కోఆపరేటివ్ లా: 2919 20 23 24 26 27 28 29 32 33 34 35 36 37 38 39 40 41 43.

పార్ట్ II ఆడిటింగ్. బుక్-కీపింగ్ : 2919 22 44 45 47 48

పార్ట్ III బ్యాంకింగ్. రూరల్ ఎకనమిక్స్ : 2919 20 22 49

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswararao

"వచ్చే ఎన్నికలలో కేరళలో కాంగ్రెస్ విజయం తథ్యం"

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఆశాభావం

హైదరాబాద్, అక్టోబర్ 16 — అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఇక్కడ మాట్లాడుతూ, 1965లో జరుగనున్న ఎన్నికలలో కేరళలో కాంగ్రెస్ పార్టీ తిరిగి మంచి మెజారిటీతో అధికారంలోకి రాగలదని తనకు విశ్వాసం వున్నదని చెప్పారు.

ఢిల్లీనుంచి విమానంలో నే డిక్కడకు వచ్చిన శ్రీ సంజీవయ్య పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కేరళ మంత్రివర్గంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం అత్యధిక మెజారిటీతో వీగిపోవడంవల్ల అక్కడ మంత్రివర్గం పటిష్ఠంగా వున్నట్టు స్పష్టమయిందని అన్నారు.

ఇప్పుడు కేరళలో కాంగ్రెసు కార్యకర్తల మధ్య పూర్తి సామరస్యంకలదని ఆయన ఉద్ఘాటించారు.

కేరళ మిశ్రమ మంత్రివర్గం నుంచి పి. ఎస్. పి. ప్రతినిధులు వైదొలగినప్పటికి మంత్రివర్గం బలహీనం కాలేదని ఆయన చెప్పారు.

అసెంబ్లీనుంచి మెజారిటీతో అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకించి, మంత్రివర్గం పట్ల విశ్వాసం ప్రకటించినదని, మంత్రివర్గం బలహీనం కాలే దనడానికి ఇది ఋజువని శ్రీ సంజీవయ్య అన్నారు.

కేరళ కాంగ్రెస్‌లో ప్రస్తుతం వున్న సమైక్యం కొనసాగించినచో మంత్రివర్గం స్థిరపడడమే కాకుండా, మంచి పరిపాలనతో, ప్రజల విశ్వాసాన్ని చూరగొనే స్థితి పొందగలుగుతుందని ఆయన చెప్పారు.

పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించడానికి ఇప్పుడు మంత్రివర్గం కృషిచేయాలని, ఇది జరిగినట్టయితే కేరళ అసెంబ్లీకి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు.

ఇటీవల జరిగిన కేరళ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి ఆయనను ప్రశ్నించగా, మునిసిపల్ ఎన్నికలు ఒక రాజకీయ పార్టీ ప్రదర్శనాన్ని, బలాన్ని స్పష్టంగా సూచించలేవని చెప్పారు. రాష్ట్రంలో చాల మునిసిపాలిటీలలో కాంగ్రెసు తన బలాన్ని పెంపొందించుకున్నదని, కొన్ని ప్రాంతాలలో మెజారిటీ కూడా సంపాదించగలిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీ కమ్యూనిస్టుల నుంచి త్రిచూర్ మునిసిపాలిటీని వశం చేసికొన గలిగిందనికూడా ఆయన తెలిపారు.

శ్రీ సంజీవయ్యకు విమానాశ్రయం వద్ద ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, కార్యదర్శులు శ్రీ పి. వెంకటరావు, శ్రీ పొక్కారావు, శాసనసభ్యులు, ఇతర కాంగ్రెస్ నాయకులు స్వాగతం చెప్పారు.

కో-ఆపరేటివ్ సూపర్‌వైజర్ల పరీక్షా ఫలితాలు

రాజమండ్రి, అక్టోబర్ 16—1962 జూన్‌లో ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్‌వారు రాజమండ్రి, విజయవాడ అనంతపురం కేంద్రాలలో నిర్వహించిన కో-ఆపరేషన్ డిప్లమా (జూనియర్) పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు :

రాజమండ్రి ; న్యూరెగ్యులేషన్స్

ఫస్ట్‌క్లాస్ : 2338 76 412 14 51.

సెకండ్ క్లాస్ : 2306 08 12 13 17 18 22 26 31 33 35 36 42 43 44 48 53 55 56 61 69 70 71 72 73 74 79 80 86 92 409 13 18 20 23 24 25 26 27 28 31 36 39 40 41 44 45 46 47 48 56 57 65 74.

థర్డ్‌క్లాస్ : 2303 04 05 09 19 20 24 27 28 30 32 34 39 45 46 47 49 50 51 52 58 60 65 66 67 68 75 77 78 81 82 84 85 89 94 98 99 402 05 07 08 11 16 17 32 33 35 37 43 49 60 66 67 69 71 72 73 76 78 79

విజయవాడ: న్యూరెగ్యులేషన్స్

ఫస్ట్‌క్లాస్: 2486 2496 2537 45 47 48 74 90 94 97 2600 13 33 36 61 74 80.

సెకండ్ క్లాస్: 2481 84 87 88 89 90 91 92 94 95 97 99 2500 02 03 04 05 07 08 09 10 11 12 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 38 39 40 41 42 43 44 46 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 66 67 68 72 73 75 76 78 81 81 82 83 85 86 88 89 91 92 93 95 96 98 99 2601 02 03 05 06 07 08 09 10 11 12 14 15 16 17 18 19 20 21 22 23 24 2625 26 28 29 30 31 32 34 35 37 నుంచి 44 46 నుంచి 60 63 నుంచి 73 75 నుంచి 79 81 82

థర్డ్ క్లాస్ : 2483 506 13 65 69 70 71 79 84 604 27 45 62

అనంతపురం : న్యూరెగ్యులేషన్

ఫస్ట్‌క్లాస్ : లేదు.

సెకండ్ క్లాస్ : 2686 91 94 98 2717 18 19 20 28 33 36 37 38 42 52 53 54 72 73 79 85 86 87

థర్డ్‌క్లాస్ : 2683 84 85 87 88 89 90 93 96 2701 04 07 11 12 15 27 29 35 39 43 49 51 55 62 63 64 66 67 68 69 70 71 75 76 78 80 88

సబ్జెక్టులవారీగా న్యూరెగ్యులేషన్స్

రాజమండ్రి :

కో-ఆపరేషన్, హిస్టరీ, థీరీ, ప్రాక్టిస్ : 2307 10 15 16 21 23 29 41 59 64 83 88 90 91 401 03 04 10 14 15 21 30 34 38 50 61 62 64 68 77 80.

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎకనమిక్స్ : 2383 401 62.

బుక్-కీపింగ్-అకౌంట్స్ : 2359 403 50.

విజయవాడ

కోఆపరేషన్, హిస్టరీ థీరీ, ప్రాక్టిస్ : 2577

ఎలిమెంట్స్ ఆఫ్‌రూరల్ ఎకనమిక్స్ : 2577

బుక్-కీపింగ్, అకౌంట్స్ : 2577

అనంతపురం

కో-ఆపరేటివ్ హిస్టరీ, థీరీ, ప్రాక్టిస్ : 2710 13 21 30 81 82 83

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎకనమిక్స్ : 2692 2748

బుక్ - కీపింగ్, అకౌంట్స్ : 2699 2709 23 61 82 83

ఆడిటింగ్ : 2758

సప్లిమెంటరీ అభ్యర్థులు :

న్యూ రెగ్యులేషన్స్

రాజమండ్రి :

అన్ని సబ్జెక్టులలో : 2792 93 98 804 06 07

కో-ఆపరేటివ్ హిస్టరీ, థీరీ, ప్రాక్టిస్ : 2791 94 95 96 803 05 08 09 11 12 13 14

కో-ఆపరేటివ్ లా, ఇతరదట్టాలు: 2819 23.

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎకనమిక్స్ : 2819 23

బుక్-కీపింగ్, అకౌంట్స్ : 2814 16 17 23

విజయవాడ :

అన్ని సబ్జెక్టులలో : 2824 25 26 28 నుంచి 36

కో-ఆపరేటివ్ హిస్టరీ, థీరీ ప్రాక్టిస్ : 2837.

కో-ఆపరేటివ్ లా, ఇతరదట్టాలు: 2838 39 43.

ఎలిమెంట్స్, ఆఫ్ రూరల్ ఎకనమిక్స్ 2842.

బ్యాంకింగ్: 2837 43 48.

బుక్-కీపింగ్ అకౌంట్స్: 2837 38 39 41 42 43 44 46 49 50.

బిజినెస్ మేనేజ్‌మెంట్, స్టాటిస్టిక్స్ ప్రాక్టీస్ 2843.

అనంతపురం :

ఎలిమెంట్స్ ఆఫ్ రూరల్ ఎకనమిక్స్ 2868 78 79 80

బుక్-కీపింగ్, అకౌంట్సు 2876

సప్లిమెంటరీ అభ్యర్థులు

ఓల్డ్ రెగ్యులేషన్స్

రాజమండ్రి :

పార్ట్ I కోఆపరేటివ్ హిస్టారికల్ జనరల్, ప్రిన్సిపుల్స్ కోఆపరేటివ్ లా: 2889 90 91 92 93 98 900 01 02 03 04 05 06 07.

[మిగతా 5 వ కాలంలో]

రైతుల్లారా

ఈ అడ్వర్ టైజు మెంటులో లాభముంది, చదవండి.... కత్తిరించండి....దాచుకొనండి.

మరింత బాగా మరింత హెచ్చుగా పొగాకును ఎలా పండించవచ్చో రేలీస్ మీకు చెబుతాయి.

మీరు సక్రమంగా రసాయనిక ఎరువులు ఉపయోగిస్తే మీ పొలం బాగా పండుతుంది. మా రేలీస్ నిపుణులు పొగాకు చేలకు ఎరువు వేయడంలో వేలాది ప్రయోగాలూ, ప్రదర్శనాలూ చేసారు. వారి కృషి ఫలితంగా, మీరు అడేపొలంలో సత్వరంగా, నిశ్చయంగా, చవుకగా మరింత మంచి పంటలు ఎలా పండించ వచ్చునో తెలుసుకో గలుగుతారు.

శ్రేష్ఠమయిన పొగాకును హెచ్చుగా పండించాలంటే, మొక్కల ఆహారాలు మూడింటిని తగు పాళ్లలో వాడవలసి వుంటుంది.

పంట పరిస్థితినీ, నిండే పొగాకును ఎందుకు ఉపయోగించేదీ, అనుసరించి, రసాయనిక ఎరువులను ఈ క్రింద, మోతాదులలో వాడాలి. 40-100 పొ. ల నైట్రోజన్, 20-50 పొ. ల ఫాస్ఫారిక్ యాసిడ్, 40-100 పొ. ల పొటాష్.

నైట్రోజన్, పొటాష్‌లలో తగు రకాలను ఎంచుకొనడం చాలా ముఖ్యం. వీటి మీదనే పొగాకు రంగూ, నాణ్యతా, ఎలా కాలేదీ ఆధార పడతాయి.

మీ పొలం - మీ ప్రాంతపు వాతావరణాలను అనుసరించి ఈ ఎరువులను సమతూక మిశ్రమాలుగా వాడితే అద్భుతమయిన ఫలితాలు కనబడతాయి.

మీ భూమికి తగిన "రెట్టు గురుతు" రసాయనిక మిశ్రమానికి సంబంధించిన సమాచారం కోసం మీకు సమీపంలోవున్న నిర్మాతను కల్సుకొనండి.

RALLIS TREE BRAND FERTILISERS

రేలీస్ ఇండియా లిమిటెడ్

320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు.